కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : బుధవారం, 22 మే 2024
సంపుటి: 14, సంచిక: 47, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## లిక్కర్ కేసులో ముగిసిన విచారణ




**న్యూఢిల్లీ మే 21(నిఘా న్యూస్):** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన ఛార్జిషీటుపై మంగళవారం విచారణ ముగిసింది. ఈడీ దాఖలు చేసిన ఏడవ సప్లిమెంటరీ ఛార్జిషీట్‌పై ప్రత్యేక న్యాయస్థానం విచారణ జరిపింది. 8 వేల పేజీలతో కూడిన ఛార్జిషీటును ఈడీ దాఖలు మిగతా2లో..

## నేటి యువత పునాదులను... బలోపేతం చేసిన రాజీవ్ గాంధీ

### రాజీవ్ వర్ధంతికి నివాళులర్పించిన సిఎం రేవంత్, తదితరులు



హైదరాబాద్ మే 21 (నిఘా న్యూస్): రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రధానిగా మిగతా2లో..



## సిద్ధమైన... తెలంగాణ గీతం

### జయ జయహే తెలంగాణ గీతానికి కొన్ని మార్పులు

అందెశ్రీ రాసిన గీతంలో స్వల్ప మార్పులు

సంగీత దర్శకుడు కీరవాణి కంపోజ్

ఒకటిన్నర నిమిషం నిడివిలో సిద్ధమైన గీతం

పదేళ్ల సంబరాలలో భాగంగా జూన్ రెండున ఆవిష్కరణ

గీతాన్ని విని అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ మే 21(నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర గీతంపై ప్రభుత్వం కసరత్తు పూర్తి చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన గీతాన్ని స్వల్ప మార్పులతో స్వరపరిచారు. తెలంగాణ అవతరణ జరిగి పదేళ్లు కావస్తున్నందున పదేళ్ల సంబరాల్లో భాగంగా జూన్ 2వ తేదీన ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీతో ఈ గీతాన్ని విడుదల చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రముఖ కవి అందెశ్రీ రాసిన జయ జయహే తెలంగాణ గీతానికి కొన్ని మార్పులు చేశారు. ఒకటిన్నర నిమిషం నిడివిలో ఈ గీతం సిద్ధం అవుతోంది. సినీ సంగీత దర్శకుడు కీరవాణితో ఈ పాటను రేవంత్ ప్రభుత్వం కంపోజింగ్ చేయించింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తవుతున్న.. ఇంతవరకు రాష్ట్రం గీతం లేకుండా పోయింది. గతంలో జరిగిన కేబినెట్ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వం గీతంపై కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ గీతాన్ని రాష్ట్ర గీతంగా మిగతా2లో..

### సోనియా గాంధీ చేతుల మీదుగా ఆవిష్కరించాలని నిర్ణయం



## చేసిన అభివృద్ధిపై... ఓట్లు అడిగే ధైర్యం లేని మోడీ

### రామ మందిరం పేరుతో ఓట్లడుగుతున్న మోడీ

ప్రశాంత కిశోర్ ఏమైనా బ్రహ్మనా..!

ప్రశాంత్ కిషోర్ ఐప్యాక్ అశాశ్వతం వైకాపా మాత్రమే శాశ్వతం

మంత్రి బొత్స సత్యనారాయణ హాట్ కామెంట్స్



*విశాఖపట్టణం మే 21(నిఘా న్యూస్): ప్రశాంత్ కిషోర్, ఎన్నికల కన్‌స్టలెన్సీలపై మంత్రి బొత్స సత్యనారాయణ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ప్రశాంత్ కిషోర్ ఏమైనా బ్రహ్మ.. ప్రశాంత్ కిషోర్ ఓ క్యాష్ పార్టీ అంటూ ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. ప్రశాంత్ కిషోర్ గిమ్మిక్కులు చేస్తారు. ఒన్ ట్మెం వ్యవహారం అనుకున్నాం. తర్వాత వది లేశామని మంత్రి అన్నారు. ప్రస్తుతానికి ఐ-ప్యాక్ నిర్మాణాత్మకంగానే ఉందని అనుకుంటు న్నామన్నారు. ప్రశాంత్* మిగతా2లో..

## 60 ఏళ్ల పాటు... దేశాన్ని ధ్వంసం చేసిన కాంగ్రెస్

### మూడు, నాలుగు తరాల జీవితాలను నాశనం చేశాయన్న మోడీ

బీహార్ ప్రచారంలో ప్రధాని మోడీపై నేతల విసుర్లు



*పాట్నా మే 21(నిఘా న్యూస్): అవినీతి, బుజ్జగింపు రాజకీయాలు, టుక్డే టుక్డే గ్యాంగ్‌పై జూన్ 4న కీలక నిర్ణయం రాబోతోందని ప్రధాని మోడీ అన్నారు. ఇంత వరకూ జరిగిన ఐదు విడతల పోలింగ్‌లో 'ఇండి' కూటమి పూర్తిగా ఓటమి పాలైందన్నారు. ఇండియా* మిగతా2లో..

## తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

### బిఆర్ఎస్‌వి ఏడుపు గొట్టు రాజకీయాలు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు



*ఖమ్మం,మే 21 (నిఘా న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేయడం చూసి బీఆర్ఎస్ ఏడుపు గొట్టు రాజకీయాలు చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాజీవ్ గాంధీ దూరదృష్టి వల్లే అగ్ర దేశాల సరసన భారత్ నిలిచిందని* మిగతా2లో..



## ఎక్సైజ్ శాఖలో పూర్తిస్థాయి ప్రక్షాళన

### ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ప్రారంభం

మంత్రి జూపల్లి కృష్ణారావు

*హైదరాబాద్ మే 21(నిఘా న్యూస్): తెలంగాణలో కొత్త మద్యం బ్రాండ్లు తీసుకొస్తున్నామనేది దుష్ప్రచారమేనని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కొత్త బ్రాండ్ల* మిగతా2లో..

## రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ

### బెంగళూరు సిటీ కమిషనర్ వెల్లడి

రేవ్ పార్టీలో నేను లేనంటూ మరో వీడియో విడుదల చేసిన హేమ

రేవ్ పార్టీలో కోట్ల రూపాయల విలువైన కొకైన్, గంజాయి స్వాధీనం



**బెంగళూరు/హైదరాబాద్ మే21(నిఘా న్యూస్):** రేవ్ పార్టీ టాలీవుడ్‌లో కలకలం సృష్టిస్తోంది. నగర శివారులో నిర్వహించిన రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ పాల్గొన్నట్లు బెంగళూరు సిటీ కమిషనర్ దయానంద్ స్పష్టం చేశారు. ఆమె సోమవారం విడుదల చేసిన వీడియో ఎక్కడి నుంచి తీశారో విచారణ మిగతా2లో..



## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్

*తిరుపతి మే 21(నిఘా న్యూస్): తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిరుపతి వెళ్లారు. హైదరాబాద్ బేగంపేట విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో మంగళవారం రేణిగుంట అంతర్జాతీయ విమానాశ్రయానికి కుటుంబ సమేతంగా చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన శ్రీవారి దర్శనార్థం తిరుమలకు బయలుదేరి వెళ్లారు. మళ్లీ తిరుపతి నుంచి తిరిగి బుధవారం హైదరాబాద్‌కు రానున్నారు. ఈ మేరకు సీఎం కార్యాలయం ఓ ప్రకటన విడుదల* మిగతా2లో..

## ఆప్ నేతలతో ప్రాణానికి ముప్పు

### సోషల్ మీడియాలో దుష్ప్రచారం

ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ ఆరోపణ



*న్యూఢిల్లీ మే 21(నిఘా న్యూస్): ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాలను సోషల్ విరీడియాలో పోస్ట్ చేస్తున్నారని ఆప్ ఎంపీ స్వాతి మాలీవాల్ ఆరోపించారు. దీని వల్ల తన కుటుంబానికి ప్రమాద ముందన్నారు. తనపై జరిగిన దాడి విషయంలో* మిగతా2లో..

## సన్న వడ్లకు... 500 బోనస్‌తో మొదలు పెడతాం

### తడిచిన మొలకెత్తిన ధాన్యంతో పాటు చివరి గింజ వరకు కొంటూనే ఉంటాం

ధాన్యం కొనుగోళ్లపై దుష్ప్రచారం తగదు : భట్టి



**హైదరాబాద్ మే 21(నిఘా న్యూస్):** ధాన్యం కొనుగోళ్లపై తప్పుడు ప్రచారం మానుకోవాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. రైతులను ఆదుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే కావాలని దుష్ప్రచారాలు చేయడం, అబద్దాలు చెప్పడం అలవాటుగా చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చివరి గింజ వరకు వడ్లు కొంటామని ఈ సందర్భంగా భట్టి వెల్లడించారు. గత బిఆర్ఎస్ సర్కార్ రైతులను మిగతా2లో..



## పారిశ్రామిక అభివృద్ధికి... కొత్తగా ఆరు పాలసీలు

ప్రపంచంతో పోటీ పడేలా పారిశ్రామిక విధానాలు

పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ పాలసీపై

అధికారులతో సిఎం సమీక్ష

**హైదరాబాద్ మే 21(నిఘా న్యూస్):** పారిశ్రామిక అభివృద్ధిలో తెలంగాణ ప్రపంచ దేశాలతో పోటీపడేలా విధానాలు ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు సంబంధించి మంగళవారం అధికారులతో సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక మిగతా2లో..

## యూట్యూబ్ అడ్డం పెట్టుకొని... దందాలు చేసే చీటర్లని నమ్మొద్దు

### నిరుద్యోగుల పాలిట శాపంగా కాంగ్రెస్ విధానాలు

ఉద్యోగాలు లేవు..నిరుద్యోగ భృతి కానరాదు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేశ్‌కు ఓటేయాలి

ప్రచార సభలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పిలుపు



నల్లగొండ మే 21(నిఘా న్యూస్): నిరుద్యోగుల పాలిట శాపంగా మారిన కాంగ్రెస్ పార్టీ తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. 2 లక్షల ఉద్యోగాల మాటే లేదు. నిరుద్యోగ భృతి ఊసే లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఖమ్మం- వరంగల్ -నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార సభలో బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్ రెడ్డికి మద్దతుగా కేటీఆర్ పాల్గొని మిగతా2లో..

## నేటి యువత పునాదులను... బలోపేతం చేసిన రాజీవ్ గాంధీ

(మొదటిపేజీ తరువాయి)

ఐటీ రంగ వృద్ధికి రాజీవ్ గాంధీ బాటలు వేశారని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. నగరంలోని సోమాజిగూడలో రాజీవ్‌గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ఆయన విగ్రహానికి నివాళి అర్పించారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, జానారెడ్డి, వి.హనుమంత రావు, షబ్బీర్ అలీ, పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి దీపాదాస్ మున్షీ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళి అర్పించారు. అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి పొన్నం ప్రభాకర్ అక్కడి న్యూయార్క్ టైమ్స్ స్క్వేర్ వద్ద నిర్వహించిన వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లిక్కర్ కేసులో ముగిసిన విచారణ

(మొదటిపేజీ తరువాయి)

చేసింది. ఎమ్మెల్సీ కవిత సహా ఐదు మంది నిందితులపై ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌ను పరిగణలోకి తీసుకునే అంశంపై వాదనల అనంతరం తుది ఉత్తర్వులను కోర్టు వాయిదా వేసింది. ఈ నెల 29న ఉత్తర్వులు వెలువరించనున్నట్లు సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం న్యాయమూర్తి కావేరి బవేజా తెలిపారు. మరోవైపు ఈ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా ఈడీ దాఖలు చేసిన సప్లిమెంటరీ చార్జిషీట్‌పై ఈ నెల 28న వాదనలు మొదలు కానున్నాయి.

## పారిశ్రామిక అభివృద్ధికి... కొత్తగా ఆరు పాలసీలు

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధికి తీసుకోవాల్సిన నూతన విధానాలపై పలు సూచనలు చేశారు. గత సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలు, పనుల్లో పురోగతికి సంబంధించిన వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. టెక్స్ టైల్స్‌కు సంబంధించి రాష్ట్రంలోని పవర్ లూమ్, హ్యాండ్ లూమ్ కార్మికులకు ఉపయోగపడేలా కొత్త పాలసీని రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. పారిశ్రామిక అభివృద్ధికి సంబంధించి కొత్తగా ఆరు పాలసీలను రూపొందించనున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఎంఎస్ఎంఈ పాలసీ, ఎక్స్ పోర్ట్ పాలసీ, న్యూ లైఫ్ సైన్సెస్ పాలసీ, రివైజ్డ్ ఈవీ పాలసీ, మెడికల్ టూరిజం పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీలను రూపొందిస్తున్నామని సీఎంకు వివరించారు. ఎన్నికల కోడ్ ముగిసేలోగా పారిశ్రామిక పాలసీలను పూర్తిస్థాయిలో రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించి ప్రపంచ దేశాల్లో ది బెస్ట్ పాలసీలను అధ్యయనం చేయాలని సూచించారు. పారిశ్రామికాభివృద్ధి రాష్ట్ర ప్రయోజనాలను మెరుగు పరుస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పలువురు పాల్గొన్నారు.

## రేవ్ పార్టీలో తెలుగు నటి హేమ

(మొదటిపేజీ తరువాయి)

జరుపుతున్నట్లు తెలిపారు. ఈ ఈవెంట్‌లో పాల్గొనడానికి పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేశారని, దాదాపు వంద మంది పాల్గొన్నట్లు ఆయన చెప్పారు. ప్రజా ప్రతినిధులెవరూ పాల్గొనలేదని కమిషనర్ వెల్లడిరచారు. 'సన్ సెట్ టు సన్ రైస్ విక్టరీ' పేరుతో నిర్వహించిన ఈ పార్టీలో పాల్గొన్న ఐదుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఈ ఘటనపై కర్ణాటక హెూంమంత్రి జి.పరమేశ్వర స్పందించారు. 'రేవ్ పార్టీలో కోట్ల రూపాయల విలువైన కొకైన్, గంజాయి స్వాధీనం చేసుకున్నాం. రాష్ట్రాన్ని డ్రగ్స్‌ఫ్రీగా మార్చాలని చేసే ప్రయత్నాలు ఇతర రాష్ట్రాల డ్రగ్స్ పెడ్లర్ల వల్ల విఫలమవుతున్నాయి. ఈ కేసులో అరెస్ట్ చేసిన వారి నుంచి మరిన్ని వివరాలు సేకరిస్తాం' అని తెలిపారు. బెంగుళూరు శివారులో ఓ వ్యాపారవేత్తకు చెందిన ఫామ్ హౌస్‌లో నిర్వహించిన రేవ్ పార్టీలో పలువురు తెలుగు టీవీ నటీనటులు, మోడళ్లు పట్టుబడిన విషయం తెలిసిందే. ఆ పార్టీలో తాను లేనని తెలుపుతూ హేమ ఓ వీడియో విడుదల చేశారు. తాను హైదరాబాద్‌లోనే ఉన్నానని, తనపై వస్తోన్న వార్తలను నమ్మొద్దని విజ్ఞప్తి చేశారు. అయితే రేవ్ పార్టీలో పోలీసులు సంపాదించిన ఫోటోలోని డ్రెస్, వీడియోలని డ్రెస్ ఒకటే కావడంతో అనుమానాలు బలపడ్డాయి. ఇదిలావుంటే బెంగళూరు శివారులో రేవ్ పార్టీ ఉదంతం హైదరాబాద్‌లో ప్రకంపనలు రేపుతోంది. నగర శివార్లలోని ఫాంహౌస్‌లలో తరచూ డ్రగ్స్ పట్టుబడడంతో పోలీసులు కఠిన చర్యలకు దిగారు. రేవ్ పార్టీలు, అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం లేకుండా నిఘా ఉంచారు. ఫాంహౌస్‌ల యజమానులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల గచ్చిబౌలిలోని రాడిసన్ హెూటల్‌లో డ్రగ్స్ పార్టీ కేసులో సినీ పరిశ్రమ సహా వివిధ రంగాల ప్రముఖుల పేర్లు బయటకు వచ్చాయి. ఈ పార్టీ వెనుక లింకుల్ని ఛేదించగా గోవా జైలులో ఉండే డ్రగ్స్ స్మగ్లర్ల పేర్లు బయట కొచ్చాయి. అంతకు ముందు టీఎస్ న్యాబ్ ఆధ్వర్యంలో రాజకీయ, సినీ ప్రముఖులపై కేసులు నమోదయ్యాయి. వరుస పరిణామాల దృష్ట్యా రేవ్ పార్టీని హైదరాబాద్‌లో కాకుండా బెంగళూరులో నిర్వహించినట్లు నగర పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రూ.50 లక్షల వ్యయంతో ఈ పార్టీ నిర్వహించిన వాసు నేపథ్యం, అతడి సంబంధాలపై దృష్టి సారించారు.

## 60 ఏళ్ల పాటు... దేశాన్ని ధ్వంసం చేసిన కాంగ్రెస్



(మొదటిపేజీ తరువాయి)

కూటమి పాపాలతో 21వ శతాబ్దపు భారతదేశం పురోగమించ లేదని, ఆ కారణంగానే ప్రతి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్, ఆర్జేడీ వంటి పార్టీలకు గట్టి గుణపాఠం చెబుతున్నారని అన్నారు.విపక్ష పార్టీల సారథ్యంలోని 'ఇండియా' కూటమిపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విమర్శల దాడి కొనసాగిస్తున్నారు. 21వ శతాబ్దపు భారతదేశాన్ని 'ఇండి' కూటమి పాపాలు ముందుకు తీసుకువెళ్లలేవని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ఆరో విడత ప్రచారంలో భాగంగా బీహార్ లోని ఈస్ట్ చంపరాన్‌లో మంగళవారం జరిగిన ర్యాలీలో ప్రధాని ప్రసంగిస్తూ, కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీలు దేశాన్ని 60 ఏళ్ల పాటు ధ్వంసం చేశాయని, మూడు, నాలుగు తరాల జీవితాలను నాశనం చేశాయని మోదీ విమర్శించారు. 60 ఏళ్లలో ఈ వ్యక్తులు భారీ ప్యాలెస్‌లు నిర్మించుకున్నారు. స్విస్ అకౌంట్లు తెరిచారు. వీరీ పిల్లలకు చదువుకునేందుకు స్కూళ్లులేవు. వారి పిల్లలు మాత్రం విదేశాల్లో చదువులు కొనసాగించారు. పేదల కష్టాల పాలయ్యారని అన్నారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌పై ప్రధానమంత్రి మోదీ పరోక్ష విమర్శలు చేస్తూ, జూన్ 4 తర్వాత మోదీ బెడ్ రెస్ట్ తీసుకుంటారని ఇక్కడ ఒకరు అన్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. అయితే దేశంలోని ఏ ఒక్కరూ తమ జీవితంలో బెడ్ రెస్ట్ తీసుకోకూడదని తాను భగవంతుని ప్రార్థిస్తున్నానని తెలిపారు. దేశ ప్రజలంతా పూర్తి శక్తిసామర్థ్యాలతో ఉండాలని కోరుకుంటు న్నానని అన్నారు. జంగిల్ రాజ్ వారసుల నుంచి ఇంతకంటే ఏమి ఆశిస్తాం. మోదీని ఆడిపోసుకోవడం మినహా ఈ ఎన్నికల్లో వాళ్లు మాట్లాడేందుకు ఎలాంటి అంశాలు లేవని మోదీ వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా ఏడు విడతల లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా ఆరో విడత పోలింగ్ జూన్ 25న జరుగనుంది.

# సిద్ధమైన... తెలంగాణ గీతం



(మొదటిపేజీ తరువాయి)

తీసుకు రానున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తెలంగాణకు ప్రత్యేక రాష్ట్ర గీతం ఉండాలని ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. గతంలో అందెశ్రీ రాసిన రాష్ట్ర గీతాన్ని అమోదిస్తూ కేబినెట్ ఓ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే తెలంగాణ ఉద్యమం కంటే ముందు ఈ గీతాన్ని రచించారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన తర్వాత కొన్ని మార్పులు, చేర్పులు చేయాల్సిన అవసరం ఏర్పడిరది. ఇందులో భాగంగానే ఆ గీతం రాసిన అందెశ్రీకి కొన్ని మార్పులు చేయాలని ప్రభుత్వం సూచించింది. అందులో భాగంగా అందెశ్రీ ఈ గీతంలో మార్పులు చేసి ప్రభుత్వం ముందుకు తీసుకొచ్చారు. దానికి రాష్ట్ర ప్రభుత్వం అమోదముద్ర వేసింది. ఆ గీతాన్ని సినీ సంగీత దర్శకుడు కీరవాణితో కంపోజింగ్ చేశారు. జూన్ 2న రాష్ట్రం ఏర్పడి పదేళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంలో.. ఈ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం భావిస్తుంది. ఈ కార్యక్రమానికి సోనియా గాంధీని చీఫ్ గెస్ట్‌గా పిలవాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. నిన్న నిర్వహించిన కేబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. సోనియాగాంధీ చేతుల మీదుగా తెలంగాణ గీతాన్ని విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తుంది. ఈ క్రమంలో మంగళవారం రచయిత అందెశ్రీ, సంగీత దర్శకుడు కీరవాణి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి తెలంగాణ గీతాన్ని వినిపించారు. ఈ గీతం చాలా బాగుందని రేవంత్ కితాబిచ్చారు. అయిదారు చరణాలతో పూర్తి గీతం ఉంటుంది. ఇందులో ఉన్నటువంటి రెండు చరణాలను మాత్రమే రాష్ట్రం గీతంగా ప్రకటించారు. ఈ రెండు చరణాల్లో తెలంగాణ అవిర్భావం ఎలా జరిగింది, రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలను గుర్తుకొచ్చేలా రాష్ట్ర గీతం ఉండనున్నది. జూన్2న రాష్ట్ర ప్రజలకు అంకితం చేయనున్నారు. ఆ తర్వాత రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక సమావేశాల సమయాల్లో తెలంగాణ గీతాన్ని ఆలపించే అవకాశం ఉంది.



## చేసిన అభివృద్ధిపై... ఓట్లు అడిగే ధైర్యం లేని మోడీ

(మొదటిపేజీ తరువాయి)





కిషోరైనా, ఐ-ప్యాక్ అయినా తాత్కాలికం.. వైసీపీ శాశ్వతమన్నారు. కో-ఆర్డినేషన్ కోసం ఐ-ప్యాక్ సంస్థ సేవలు తీసుకున్నామని మంత్రి బొత్స సత్యనారాయణ వెల్లడిరచారు. కన్సల్టెన్సీ సంస్థలు ఎన్నైనా చెబుతాయి. నిర్ణయం తీసుకోవాల్సింది మేమేనన్నారు. ఐ-ప్యాక్ చెప్పిన వారికే టిక్కెట్లు ఇచ్చారనేది అవాస్తవమని, ఐ-ప్యాక్ ఓ జాబితా ఇస్తుంది. అందులో నుంచి అభ్యర్థులను పార్టీ సెలెక్ట్ చేసుకుందన్నారు. ఏపీ ఎన్నికల ఫలితాలపై ప్రశాంత్ కిషోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఫలితాల్లో వైసీపీ ఓటమి తప్పదని పీకే పేర్కొనగా ఆ వ్యాఖ్యలపై తాజాగా మంత్రి బొత్స సత్యనారాయణ ఘాటుగా స్పందించారు. ఈ క్రమంలో ఏపీలో ఎన్నికల ఫలితాలపై మంత్రి బొత్స సత్యనారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు. వెరీ క్లారిటీగా ఉన్నామని 175 సీట్లు వస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మేం మేలు చేస్తేనే ఓటేయండని అడిగిన జగన్ దేశ రాజకీయాల్లో చరిత్ర సృష్టించారన్నారు. జగన్ అడిగిన విధంగా మోడీ కూడా ధైర్యంగా ఓట్లడగలేకపోతున్నారన్నారు. పరిపాలన చూసి ఓటేయండని ప్రధాని కూడా అడగ లేక పోయారన్నారు. దేశానికి మేలు చేశానని, ఓటేయ్యండి అని మోడీ కూడా అడగడం లేదన్నారు. రామాలయ నిర్మాణం, సీతమ్మ భూమి, ముస్లిం రిజర్వేషన్లు వంటి వాటిని ప్రస్తావిస్తూ ప్రధాని ఓట్లు అడుగుతున్నారన్నారు. ఎన్నికలయ్యాయి ఫలితాలు రావాల్సి ఉందన్నారు. ఎవరి ధీమా వారికుందన్నారు. మేం ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పామన్నారు. ప్రతిపక్షంలో కూడా వారు చెప్పాల్సింది చెబుతున్నారని ఎన్నో ఎన్నికలు చూశాను కానీ, ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని మంత్రి చెప్పారు. ఇప్పుడు ప్రధాన రాజకీయ నేతలంతా విదేశాల్లో ఉన్నారన్నారు. జగన్ విదేశీ పర్యటన మీద రకరకాల విమర్శలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. చంద్రబాబు, లోకేష్ కూడా విదేశాలకు వెళ్లిపోయారని ముఖ్య నేతలు విదేశాల్లో ఉన్నారు ఇంకొందరు నేతలు ప్రయాణాల్లో ఉన్నారని ఇక్కడున్న వారు ఇప్పుడు ఎందుకు గొడవ చేస్తున్నారని ప్రశ్నించారు. కొంత గ్యాప్ ఇవ్వాలని ఆయన సూచించారు. చంద్రబాబు ఎక్కడికెళ్లారో ఎందుకు చెప్పడం లేదని ఆయన ప్రశ్నించారు. చెప్పాల్సిన అవసరం లేదంటే సరే కానీ, జగన్ పర్యటనల మీద ఎందుకింత చర్చ అంటూ ఆయన పేర్కొన్నారు. విద్యా వైద్యంలో తమపై ఇంకా ఆరోపణలు చేస్తున్నారని కూటమి మేనిఫెస్టోలో విద్యా రంగంపై హామీలు ఎందుకివ్వలేదని మంత్రి ప్రశ్నించారు. ఇప్పుడు 1-10 తరగతుల్లో 39,61,198 మంది విద్యార్థులున్నారని.. వైసీపీ హయాంలో విద్యా విధానం దేదీప్యమానంగా వెలిగిందన్నారు. విద్యార్థుల కోసం ఎన్నో సంస్కరణలు చేపట్టామన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు విద్యా విధానం మెరుగయ్యేలా ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు.

## సన్న వడ్లకు... 500 బోనస్‌తో మొదలు పెడతాం

(మొదటిపేజీ తరువాయి)



పట్టించుకోలేదని, ప్రచారార్భాటాలు మాత్రం దండిగా చేసిందని విమర్శించారు. వరివేస్తే ఉరి అన్నవారా విమర్శలు చేసేదని మండిపడ్డారు. సన్న వడ్లకు రూ.500 బోనస్‌తో మొదలు పెడతామని చెప్పారు. రైతుల పేరు మీద రాజకీయాలు చేయొద్దని ఆ రెండు పార్టీల నేతలకు ఆయన సూచించారు. స్వార్థ రాజకీయాల కోసం రైతులను వాడుకుంటున్నారని ఆగ్రహించారు. గత సర్కార్ తడిసిన వడ్లను కొనలేదని విమర్శించారు. తాము తడిసిన ధాన్యాన్ని ఎమ్మెస్పీ రేటుకే కొంటున్నామని తెలిపారు. 15 రోజుల ముందు నుంచి వడ్లు కొనుగోలు పక్రియ ప్రారంభించామని చెప్పారు. మంగళవారం గాంధీభవన్‌లో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయ స్వార్థం కోసం బీఆర్ఎస్ బీజేపీ నేతలు అడ్డగోలుగా మాట్లాడొద్దని సూచించారు. గత బిఆర్ఎస్ మోసం చేసిన మాదిరిగా కాకుండా వర్షాలకు తడిచిన ధాన్యం కూడా కొంటున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. అయితే రాజకీయాలు చేయడం అలవాటు కనుక ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. అబద్దాలు చెప్పడం భారాస నేతలకు అలవాటన్నారు. 15 రోజుల ముందుగానే ధాన్యం కొంటున్నట్లు వివరించారు. గతం కంటే ఎక్కువగా 7,215 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు చెప్పారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యాన్ని అప్పటి ప్రభుత్వం కొనలేదని గుర్తు చేశారు. 'చివరి గింజ వరకూ కొంటాం రైతులు ఆందోళన చెందవద్దని భట్టి భరోసా ఇచ్చారు. తడిచిన, మొలకెత్తిన ధాన్యానికి కూడా ఎంఎస్‌పీ ఇచ్చి తీసుకుంటాం. ధాన్యం రైతులకు మూడు రోజుల్లోనే డబ్బు అందిస్తున్నాం. వర్షసూచనపై ఎప్పటికప్పుడు రైతులకు సమాచారం ఇవ్వాలి. రూ.500 బోనస్ సన్న ధాన్యానికే అని విపక్షాలు విమర్శిస్తున్నాయి. రూ.500 బోనస్ అనేది సన్న ధాన్యం నుంచి మొదలుపెట్టాం అని భట్టి విక్రమార్క తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ క్రమంలో వరి కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ధాన్యం తడిసినా, చివరకు మొలకెత్తిన గింజలు కూడా కొంటామని వెల్లడిరచారు. రేటు తగ్గించకుండా కొంటామని అన్నారు. దీంతోపాటు వరి ధాన్యం కొనుగోలు చేసిన మూడు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. ఈ అంశం ప్రతిపక్షాలకు రుచించడం లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతులను భయభ్రాంతులకు గురి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రైతులను ఇబ్బంది పెట్టేందుకు రాజకీయాలను వాడొద్దని ప్రతిపక్షాలకు డిప్యూటీ సీఎం హితవు పలికారు. రాష్ట్రంలో అసలు ధాన్యమే కొనుగోలు చేయడం లేదు, కల్లాల్లోనే ధాన్యం తడిసి ముద్దవుతుందని బీఆర్ఎస్, బీజేపీ నేతలు పచ్చి అబద్దాలు ప్రచారం చేస్తున్నారని భట్టి విక్రమార్క తెలిపారు. అందులో నిజం లేదని చెప్పారు. గత ఏడాది ఇదే సమయంలో తాను పాదయాత్ర చేస్తుండగా రోడ్ల వెంట ధాన్యం కుప్పలుగా పోసి రైతులు ఇబ్బంది పడేవారని భట్టి గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మాత్రం గత ప్రభుత్వం కంటే 15 రోజులు ముందుగానే ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించినట్లు చెప్పారు. బీఆర్ఎస్ మాదిరిగా కాకుండా వీరికంటే ఎక్కువ కేంద్రాల్లో 7,245 కొనుగోళ్లను ప్రారంభినట్లు స్పష్టం చేశారు. ఎన్ని టన్నుల ధాన్యం పండినా కూడా కొంటామని స్పష్టం చేశారు. ఇక ధాన్యం బోనస్ విషయానికి వస్తే సన్న బియ్యానికే రూ. 500 బోనస్ అనలేదని, సన్నాలతో 500 రూపాయల బోనస్ పక్రియను మొదలు పెట్టామని చెప్పారు. నాటి సీఎం కేసీఆర్ వరి వేస్తే ఉరే అని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న రైతు అనుకూల నిర్ణయాలు ప్రతిపక్షాలకు మింగుడు పడడం లేదని భట్టి అన్నారు. రైతుల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పెరగడంతో ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని వెల్లడిరచారు. ఈ సందర్భంగా తప్పుడు సమాచారం ప్రజల్లోకి తీసుకెళ్లవద్దని కోరారు.

# తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయం

(మొదటిపేజీ తరువాయి)



కొనియాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో తీన్మార్ మల్లన్న విజయం ఖరారైందన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ ఖమ్మం ఎస్.ఆర్. కన్వెన్షన్‌లో నియోజక వర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో మంత్రి తుమ్మల, ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ..దేశంలో సాంకేతిక విప్లవం తెచ్చిన ఘనత రాజీవ్ గాంధీదేనని తెలిపారుమల్లన్న అధికార పార్టీలో ఉన్న ఆయన గొంతు మూగబోదని చెప్పారు. శాసన మండలిలో వీరీ గొంతుకగా మల్లన్నను గెలిపించాలని కోరారు. రేవంత్ పాలనలో అన్ని రంగాలు సంతోషంగా ఉన్నాయని చెప్పుకొచ్చారు. బొనస్ అంటే తెలియని వారు సన్న వడ్ల బోనస్‌పై మాట్లాడుతున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. తెలంగాణ సంపద కొల్ల గొట్టిన కల్వకుంట్ల కుటుంబమే బ్లాక్ మెయిలర్స్ అని తాను కాదని వరంగల్ - ఖమ్మం- నల్లగొండ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అన్నారు. ఉద్యమాల పురిటిగడ్డ ఖమ్మం అని తెలిపారు. అత్యధిక పట్టభద్రులు ఖమ్మంలో ఉన్నారని చెప్పారు. పట్టభద్రుల ఉప ఎన్నిక రావడానికి కారణమైన బీఆర్ఎస్‌ను ఓడిరచాలని పిలుపునిచ్చారు. అక్రమ కేసులు బనాయించిన మాజీ మంత్రి కేటీఆర్ నీతి కథలు చెబుతున్నారని అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రజలు ఘోస పడ్డారని చెప్పారు. కేసీఆర్ హయాంలో ఉద్యోగులకు జీతాలు రాని దుస్థితి ఉందని, పెన్షనర్లు అవస్థలు పడ్డారన్నారు. కాంగ్రెస్ పాలనలో జాబ్ క్యాలెండర్‌తో నిరుద్యోగుల కలలు నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. తాను మంచోడు కాదని కేటీఆర్ సోషల్ మీడియా లో విష ప్రచారం చేయిస్తున్నారని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు పట్టభద్రులు బుద్ధి చెప్పాలని తీన్మార్ మల్లన్న అన్నారు.

## తిరుమల చేరుకున్న సీఎం రేవంత్



(మొదటిపేజీ తరువాయి)

చేసింది. మనవడి తలనీలాలు సమర్పించేందుకు రేవంత్ కుటుంబంతో సహా తిరుపతికి వెళ్లారు. నేటి నుంచే తిరుమలలో వీఐపీ దర్శనాలు ప్రారంభమవడంతో కుటుంబ సమేతంగా తిరుపతి వెళ్లారు. కుటుంబ సభ్యులతో కలిసి ద్కెవ దర్శనం చేసుకోనున్నారు. రాత్రికి రచనా అతిథిగృహంలో రేవంత్ బస చేస్తారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి హెూదాలో రేవంత్ రెడ్డి తొలిసారిగా బాలాజీని దర్శించుకోనున్నారు. ఈ నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రచనా అతిథిగృహం వద్ద రేవంత్ రెడ్డికి టీటీడీ ఈవో ధర్మారెడ్డి స్వాగతం పలికారు. తన మనవడి పుట్టెంట్రుకలను రేవంత్ కుటుంబ సభ్యులు స్వామి వారికి సమర్పించనున్నారు. రేపు ఉదయం శ్రీవారిని రేవంత్ దర్శించుకోనున్నారు అనంతరం బుధవారం తిరిగి హైదరాబాద్ చేరుకోనున్నారు. కాగా మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లో పరిశ్రమల భవన్‌లో అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. అయితే సీఎం రేవంత్ తిరుమల పర్యటనతో పలు శాఖలపై ఈరోజు సాయంత్రం నిర్వహించాల్సిన సమీక్షలు, ఇతర కార్యక్రమాలు రద్దు చేసినట్లు సీఎం కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

## యూట్యూబ్ అడ్డం పెట్టుకొని... దందాలు చేసే చీటర్లని నమ్మొద్దు



(మొదటిపేజీ తరువాయి)

ప్రసంగించారు. అరచేతిలో వైంకుఠం చూపెట్టి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటేద్దామా..? పదేండ్ల పాటు నిజాయితీగా పని చేసిన బీఆర్‌ఎస్‌కు ఓటెద్దామా, ఒక గోల్డ్ మెడల్ సాధించి ప్రజాసేవకు అంకితమైన రాకేశ్ రెడ్డికి ఓటేద్దామా మీడియా, యూట్యూబ్ అడ్డం పెట్టుకుని దందాలు చేసే చీటర్లకు ఓటేద్దామా అనేది ఆలోచించాలని పట్టభద్రులకు కేటీఆర్ సూచించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం జాబ్ క్యాలెండర్ లేదు. మెగా డీఎస్సీ ముచ్చటనే లేదు. ఇప్పటికే 30 వేల ఉద్యోగాలు ఇచ్చానని రేవంత్ అంటున్నాడు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఒక్క నోటిఫికేషన్ కూడా రాలేదు. బ్లాక్ మెయిలర్లు, దందాలు చేసేటోళ్లకు అవకాశం ఇస్తే సమాజానికి తీవ్ర నష్టం. ఈ ఎన్నికల్లో రాకేశ్ రెడ్డికి ఆశీర్వాదం ఇస్తే ప్రభుత్వం నిలదీసే అవకాశం ఉంటుందని కేటీఆర్ అన్నారు.

## ఆప్ నేతలతో ప్రాణానికి ముప్పు

(మొదటిపేజీ తరువాయి)

విచారణ జరుగుతున్న సమయంలో ఆప్ నేతలు తన వ్యక్తిగత వివరాల్కెన వాహన నెంబర్లు మొదల్కెన వాటిని లీక్ చేయడాన్ని ప్రశ్నించారు. ఎక్స్ వేదికగా మాట్లాడుతూ తాను అవినీతికి పాల్పడినందుకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారని దిల్లీ మంత్రులు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. భాజపా సూచనల మేరకే చేశానని పుకార్లు సృష్టిస్తున్నారు. 2016లో నామీద నమోద్కెన కేసుకు వ్యతిరేకంగా న్యాయబద్ధంగా పోరాటం చేశాను. కోర్టు అది తప్పుడు కేసును కొట్టేసింది. ఆ సమయంలో ఆప్ నేతలు నన్ను లేడీ సింగం అని పొగిడారు. వారికి నేనిప్పుడు భాజపా ఏజెంట్‌గా కనిపిస్తున్నానా అని ఆప్ వర్గాలను నిలదీశారు. దిల్లీ మంత్రులు అధికార మత్తులో ఉన్నారని, నిజం ఎప్పటికైనా బయటపడు తుందన్నారు. వారు చెప్పే ప్రతి అబద్దానికి కోర్టుకు లాగుతానని హెచ్చరించారు. నిజం మాట్లాడినందుకు పార్టీ మొత్తం తనపై ట్రోల్ చేస్తోందన్నారు. పార్టీలోని ప్రతి ఒక్కరినీ పిలిచి తన వ్యక్తిగత వీడియోలు ఉంటే పంపమని చెబుతూ వాటిని లీక్ చేస్తున్నారని విమర్శించారు.

## ఎక్సైజ్ శాఖలో పూర్తిస్థాయి ప్రక్షాళన

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఎవరూ దరఖాస్తు చేయలేదని, అసలు పరిశీలనే జరగలేదని స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరవాత ఎక్సైజ్ శాఖను పూర్తిగా ప్రక్షాళన చేస్తామని అన్నారు. గాంధీ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. దొంగే దొంగ అన్నట్లుగా భారాస నేతల మాటలు ఉన్నాయి. వారు ప్రతిదీ ఆరోపణలు చేసి బద్‌నామ్ చేసే దిశగా రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చాలా శాఖల్లో బిల్లులు పెండిరగ్‌లో పెట్టింది. రైతు భరోసాకు సంబంధించి రూ.6వేల కోట్లకు పైగా చెల్లింపులు మా ప్రభుత్వంలో జరిగాయి. ఈ నెలలోనే రూ.370 కోట్ల చెల్లింపులు చేశాం. మద్యం కొరత ఉంటే ప్రభుత్వానికే నష్టం ప్రజలకు కాదు. బ్లాకులో అమ్మిన ఘటనలపై ఎక్సైజ్ శాఖ కేసులు నమోదు చేసింది. టానిక్‌లకు గత ప్రభుత్వం ఇచ్చిన పన్ను మినహాయింపులను రద్దు చేశాం. తయారీ యూనిట్ల వద్ద ఎలాంటి అక్రమాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి పోలీసులు నిరంతరం పరిశీలిస్తున్నారు. గతంలో పైరవీలు, ముడుపులు ఉంటే తప్ప ఉద్యోగుల బదిలీలు జరిగేవి కావు. ఇప్పుడు అలాంటివేవీ లేకుండానే పోర్టల్ ద్వారా బదిలీలు జరుగుతున్నాయి. తప్పుడు రాతలు రాసిన పత్రికపై పరువునష్టం దావా వేస్తాం. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత ఎక్సైజ్‌శాఖను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తాం అని జూపల్లి తెలిపారు.



దమ్మాయిగూడ కౌన్సిలర్ గురువెల్లి వెంకటరమణ రావు పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దూల్ల సురేంద్రనాథ్ రెడ్డి, సుధాకర్ రావు, మధుసూదన్, అంబాల కిషన్, నరేందరగౌడ్ విగ్నేష్ అజయ్, నాగరాజు, సంతోష గోపాల్, సుజాత, జయశ్రీ, సుగుణ, లక్ష్మి,తదితరులు కేక్ కట్ చేసి హృదయపూర్వకంగా పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

*-దమ్మాయిగూడ, మే 21 (నిఘా న్యూస్):*

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**హబ్సిగూడ, మే 21 (నిఘా న్యూస్):** శాఖపరమైన మర మ్మత్తుల కారణంగా ఈనెల 22 వ తేదీ బుధవారం హబ్సిగూడ సెక్షన్ పరిధిలో విద్యుత్ సరఫరాకు అంత రాయం కలుగుతుందని హబ్సిగూడ విద్యుత్ శాఖ ఏ ఏ ఈ ఎన్ రాంరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 11 కెవి రవీంద్ర నగర్ ఫీడర్ సీట్ నెంబర్ 8 సబ్ స్టేషన్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. ఆ సమయంలో జెఎస్ఎన్ కాలనీ ఎస్ ఎస్ నగర్, మహేశ్వరి నగర్, రవీంద్ర నగర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు . అలాగే 11 కె.వి హెచ్ఎంటి నగర్ ఫీడర్, ఎన్జీఆర్ఐ సబ్ స్టేషన్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుండి 4:30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు. ఆ సమయంలో హైకోర్టు కాలనీ, బ్యాంకు కాలనీ, హెచ్ఎంటి నగర్ రోడ్ నెంబర్ 2 నుండి 12 వరకు, బాపూజీ నగర్ తదితర ప్రాంతాల్లో ఆ సమయంలో విద్యుత్ సరఫరాఉండదని వెల్లడించారు. విద్యుత్ వినియోగదారులు వ్యాపారస్తులు తమతో తమ సిబ్బందితో సహకరించాలని ఏఏ ఈ ఎన్ రాంరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులు



**నల్లకుంట, మే 21 (నిఘా న్యూస్):** భారత రత్న,మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా అంబర్ పేట నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు ఆయనకు నివాళు లర్పించారు. తిలక్ నగర్ గాంధీ బొమ్మ వద్ద జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు జిబి శ్యామ్ రావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యదర్శి అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హరినాథ్ రెడ్డి, సిహెచ్ మురళీకృష్ణ లు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిబిశ్యామ్‌రావు మాట్లాడుతూ ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం పరితపించిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. రాజీవ్ గాంధీ ఆశయాలకనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేసి దేశానికి తమ వంతు సేవలందించాలని సూచించారు. అజయ్ కుమార్ మాట్లాడుతూ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హాయంలో భారతదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించిందన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేతను జాతి ఎన్నడూ మరవదు అన్నారు.

## కమలాపురంలో రహదారి పనులు



**కారేపల్లి, మే 21 (నిఘా న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామంలో ప్రభుత్వం ద్వారా మంజూరైన సిసి రోడ్ల ఏర్పాటు ముమ్మరంగా సాగుతున్నాయి. సంబంధిత కాంట్రాక్టర్లు దగ్గరుండి పనులను నిర్వహిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలతో కూడిన సిసి రోడ్డును ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## హజ్ యాత్రికుడికి ముస్లిం నేతల సన్మానం



**వనపర్తి, మే 21 (నిఘా న్యూస్):** వనపర్తి పట్టణానికి చెందిన ముస్లిం నేత ఖయ్యూం హజ్ యాత్రకు వెళ్తున్న సందర్భంగా ముస్లిం మైనార్టీ నాయకులు మంగళవారం శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హజ్ యాత్రను విజయవంతంగా ముగించుకొని క్షేమంగా తిరిగి స్వదేశానికి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సయ్యద్ అక్తర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షుడు ఎండి. అనీస్, మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు గులాం ఖాదర్ ఖాన్, సాబేర్, అబ్జలుద్దీన్, మునీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# రామంతపూర్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి

**రామంతపూర్, మే 21 (నిఘా న్యూస్):** రామంతాపూర్ లో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకుపోవడానికి ఆనాడు చేపట్టిన కార్యాచరణలో భాగంగానే ఈరోజు భారతదేశం సాంకేతిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు సాధించడానికి కారణమైందన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ స్వరాజ్యం తేవడానికి కూడా నేరుగా ఢిల్లీ నుండి పల్లె వరకు నిధులను తీసుకురావడానికి కార్యాచరణను తీసుకున్నటువంటి గొప్ప వ్యక్తి, పల్లెలు బాగుండాలని ఆశించినటువంటి వ్యక్తి రాజీవ్ గాంధీ అని అటువంటి వ్యక్తికి కొనియాడి నివాళులు అర్పించడం మన బాధ్యత అని, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా శాంతిని కాపాడడానికి కాంగ్రెస్ కార్యకర్తలు బాధ్యతగా తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ వర్ధంతిని ఉగ్రవాద వ్యతిరేక దినంగా పాటించాలని, ఆయన అడుగుజాడల్లో నిడవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ



డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్.సి.సెల్,బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వెలుగోడులో తితిదే ధార్మిక కార్యక్రమాలు



**కర్నూలు/వెలుగోడు, మే 21 (నిఘా న్యూస్):** వెలుగోడు అయపురెడ్డి నగర్ లో వెలసిన శ్రీ లక్ష్మీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా టీటీడీ ధర్మ ప్రచార పరిషత్ కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నుండి మూడు రోజులపాటు ధార్మిక ప్రవచనాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీమద్రామాయణం, మహాభారతం, భగవద్గీతలపై ప్రతి రోజు స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ కుంకుమార్చన కార్యక్రమాలు, శనివారం సుదర్శన మహా మృత్యుంజయ హోమం, మహాబలి పూర్ణాహుతి, 108 కేజీల పులిహోరతో స్వామి వారికి తిరుప్పావడ సేవ, సాయంత్రం 5గంటలకు శ్రీనివాస కళ్యాణం, తదనంతరం భక్తులందరికీ మహాప్రసాద వితరణ ఏర్పాటు చేసినట్లు శ్రీలక్ష్మి ప్రసన్న వేంకటేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు బల్లాని వేంకట సత్యనారాయణ, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తెలిపారు. ఇందుకు సంబంధించి కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. మొదటి రోజు శ్రీమద్రామాయణంపై యం.మద్దయ్య స్వామి ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ధర్మప్రచార మండలి సభ్యులు ఉదారపు రామలింగేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు తెలుగు నాగలక్ష్మమ్మ, జ్యోత్స్న, సాలమ్మ, అంజనమ్మ, వెంకటేశ్వర్లు,రాజు, శివుడు, ఆంజనేయులు, భరత్, బి.రాము, నాగేశ్వరరావు, లక్ష్మీ నారాయణ, రమణయ్య, మురళీ కృష్ణ, నాగార్జున, సంజీవరాయుడు, యం. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ మోసగాళ్ల వలలో పడకండి: ఎస్సై రాజారామ్




**కారేపల్లి, మే 21 (నిఘా న్యూస్):** సింగరేణి మండలం కారేపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఖమ్మం కమీషనర్ సిపి సునీల్ దత్ ఆదేశాల ప్రకారం మంగళవారం కారేపల్లి ఎస్సై రాజారాం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు ప్రజలకు కల్పించారు. సైబర్ నేరాలపై ఫ్లెక్సీ కార్డులో ఛాయాచిత్రా బొమ్మలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజారామ్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టాలంటే ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని కోరారు. మహిళలు, పిల్లల మీద సైబర్ నేరాలపై ప్రత్యేకంగా దృష్టి సారించి అన్ని రకాల సైబర్ నేరాలను ప్రజలు నివేదించేందుకు వీలుగా ప్రభుత్వం నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోస్టల్ ప్రారంభించింది అన్నారు. ఇందులో నివేదించబడిన సైబర్ నేరాల సంఘటనల సమాచారం చట్ట నిబంధనల మేరకు తదుపరి చర్యల కోసం సంబంధిత ఆర్థిక మోసాలపై తక్షణ నివేదన సహా మోసగాళ్లు నిధులు స్వాహాకు పాల్పడకుండా నిరోధించేందుకు సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్మెంట్ సిస్టం ప్రారంభించబడింది అన్నారు. ఆన్ లైన్ సైబర్ ఫిర్యాదుల నమోదులో ప్రజలకు సాయం కోసం ఉచితంగా సహాయం కేంద్రం ఫోన్ 1930 నెంబర్ ను వినియోగించు కోవాలని తెలిపారు. సైబర్ నేరాలు నేటి తరంలో కంప్యూటర్ వాడకం ద్వారా సైబర్ నేరగాళ్లు ఎక్కువయ్యారు. అని అన్నారు. మొబైల్ ఫోన్ హ్యాంగ్ చేయడం, బ్యాంక్ ఎకౌంట్ ని హ్యాంగ్ చేయడం, లోన్ యాప్ ద్వారా హ్యాంగ్ చేయడం, ఖాతాలో నగదు జమ చేస్తామంటూ ఓటిపి చెప్పమని హ్యాంగ్ చేయడం వంటివి జరుగుతున్నాయని వాటిపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ల వలలో పడితే వెంటనే తక్షణం సమాచారం అందించాలని లేక టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని లేక టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేయాలని అన్నారు. నగదు పోయాక వారం రోజుల తర్వాత తెలియజేస్తే చేసేది ఏమీ లేదని అన్నారు. సైబర్ నేర అంశాలపై అవగాహన కలిగి ప్రతి ఒక్కరు ఉండాలని అన్నారు. సైబర్ నేరాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కారేపల్లి ఎస్సై రాజారామ్, సిబ్బంది శంకర్, రాజేందర్, శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరు నాగారంలో.. ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి



**ఏటూరు నాగారం, మే 21 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ, వర్ధంతిని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పలువురు జిల్లా మండల నాయకులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ భారత దేశంలో ఐటీ రంగానికి పునాదులు వేసిన మహానుభావుడు రాజీవ్ గాంధీ అని ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన ఆయన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాని అని ప్రపంచంలో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని తన ప్రధాన ఆశయాలలో భారత ఐక్యతను పరిరక్షిస్తూనే దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకువెళ్ళడం ముఖ్యమైనదని రాజీవ్ పదేపదే చెబుతూండేవారటని భారత దేశంలో శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేశాడని రఘు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్సవడ్ల వెంకన్న, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ.అయూబ్ ఖాన్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్,మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య మండల ఉపాధ్యక్షులు వీసం నర్సయ్య, సొసైటీ డైరెక్టర్ వంగపండ్ల రవి యాదవ్ మండల యూత్ అధ్యక్షులు గద్దల నవీన్, టౌన్ యాత్ అధ్యక్షులు బండారి లక్కీ, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ శరికొప్పుల శ్రీను, హరికృష్ణ, నగవత్ కిరణ్, సింగిరెడ్డి శ్రీరాములు, కొప్పుల శ్రీను, సర్దార్ పాషా, కుక్కల రాములు, పొలాబోయిన గోపాల్, కే రంజిత్, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.



నవభారత నిర్మాత యువతకు ఆదర్శం భారతరత్న మాజీ ప్రధానికి రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బోజి రెడ్డి మాట్లాడుతూ భారత్ లో సాంకేతిక విప్లవానికి మార్గదర్శకుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆత్మకు శాంతించాలని మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో శంకర్ సెట్ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంపీపీ రమేష్ చౌహాన్ పందరి రెడ్డి రామచందర్ అంజిరెడ్డి పాక్స్ వైస్ చైర్మన్ శంకర్ తాలూకా సంఘం అధ్యక్షులు హనుమంత ఈశ్వరప్ప విఠల్ రావు రాజు సెట్ మారుతీ సాయిరారెడ్డి జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

*-నారాయణఖేడ్, మే 21 (నిఘా న్యూస్):*

## చనుమోలు మృతికి నామ నివాళి



**పాల్వంచ, మే 21 (నిఘా న్యూస్):** కాంట్రాక్టర్స్ కాలనీకి చెందిన కేటీపీఎస్ కాంట్రాక్టర్ చనుమోలు వెంకటేశ్వరరావు మృతి చెందగా, బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు మంగళవారం భౌతిక కాయాన్ని సందర్శించి, పూల మాల వేసి, శ్రద్ధాంజలి ఘటించి, సంతాపం తెలిపి, ఘనంగా నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతిని తెలిపి, ధైర్యం చెప్పారు. చనుమోలు ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు,పట్టణ అధ్యక్షుడు రాజుగౌడ్, నల్లమల వేణు,చంద్ర వెంకటేశ్వర్లు, పరుచూరి వెంకటేశ్వరరావు,మోరంపూడి ప్రసాద్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై సమీక్ష

### సింగరేణి మండల తహశీల్దార్ సంపత్ కుమార్



**కారేపల్లి, మే 21 (నిఘా న్యూస్):** ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఏర్పాట్లను సింగరేణి మండల తహశీల్దార్ సంపత్ కుమార్ మంగళవారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కారేపల్లి మండలంలో 2,794 మంది ఎమ్మెల్సీ ఓటర్లు ఉన్నట్లు తెలిపారు. మే 27వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో ఎమ్మెల్సీ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. సింగరేణి మండల కేంద్రంలో మూడు పోలింగ్ బూతులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పోలింగ్ బూతులు ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మెల్సీ ఓటు హక్కు కలిగిన వారు ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ఓటు హక్కును వినియోగించుకునే సదుపాయం కల్పించినట్లు తెలిపారు. పోలింగ్ బూతుల వద్ద మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొనసాగుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ ఓటర్లకు ఓటర్ స్లిప్పులు అంగన్వాడి టీచర్లచే అందజేయబడుతున్నాయని తెలిపారు.

## పెబ్బేరులో ఘనంగా రాజీవ్‌గాంధీ వర్ధంతి



**పెబ్బేరు, మే 21 (నిఘా న్యూస్):** దేశానికి సాంకేతికతను తీసుకువచ్చింది రాజీవ్ గాంధీనేనని పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మంగళవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా ఎస్సి సెల్ మాజీ అధ్యక్షులు గంధం రాజశేఖర్,జిల్లా ఎస్సీ సెల్‌నాయకులుదూపంసర్వేష్, మండల నాయకులు దయాకర్ రెడ్డి,కౌన్సిలర్ అశ్విని సత్యనారయణ, పట్టణ ఉపాధ్యాక్షులు సునీల్ కుమార్, రాములు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దారపోగువెంకటేష్,నాయకులువినయ్, శివ,ఎల్లారెడ్డి, శివసాయి, నేష నరసింహ, రాము,వడ్డే అంజి, శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతిలో లయన్ కెవి.రమణారావుకు సన్మానం

### కళలను విశ్వవ్యాప్తం చేస్తున్న రమణారావుకు గుర్తింపు



**తిరుపతి, మే 21 (నిఘా న్యూస్):** తిరుపతి పట్టణంలో అన్నమాచార్య 616 వ జయంతి వేడుకలలో భాగంగా శ్రీశ్రీశ్రీ అన్నమయ్య సంగీత నృత్యోచ్ఛవం నిర్వహించారు. సంగీత నృత్య కార్యక్రమంలో దేశ విదేశాలలో ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తూ కళలను విశ్వ వ్యాప్తం చేయడానికి కృషిచేస్తున్నందుకు గాను ప్రముఖ సాంస్కృతిక సేవా సంస్థల అధ్యక్షుడు లయన్ కె.వి.రమణారావును ముఖ్య అతిథిగా విచ్చేసిన టిటిడి పాలక మండలి మాజీ సభ్యులు పోకల అశోక్ కుమార్, విశిష్ట అతిథి శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 14 వ తరం వంశీకులు శ్రీ హరినారాయణా చార్యుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.



మీర్పేట్ హెచ్ బి కాలనీ అధ్యక్షులు పోలేపక అంజయ్య, జలగం వెంకటేష్ ల ఆధ్వర్యంలో మంగళవారం రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు జరిగాయి. ముఖ్యఅతిధిగా ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, వివిధ డివిజన్ల అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, ఎస్సి.సెల్, బి సి సెల్ నాయకులు యూత్, ఎన్ఎస్ యుఐ నాయకులు పాల్గొన్నారు.

*-మౌలాలి, మే 21 (నిఘా న్యూస్):*

## రెండు రోజులు నీటి సరఫరా బంద్



**ఉప్పల్, మే 21 (నిఘా న్యూస్):** హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి డివిజన్ 14 ఉప్పల్ సబ్ డివిజన్ పరిధిలో లీకేజీల మరమ్మతుల కారణంగా ఆయా కాలనీలకు రెండు రోజులు మంచినీటి సరఫరా ఉండదని ఉప్పల్ సబ్ డివిజన్ డీజీఎం బైళ్ళ రజనీకాంత్ ఒక ప్రకటనలు తెలిపారు. వెంకటేశ్వర కాలనీ, మాస్టర్ ఛెఫ్, రాజ్యలక్ష్మి థియేటర్ ప్రాంతంలో లీకేజీల మరమ్మత్తులు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. మరమ్మత్తులు పూర్తయిన వెంటనే మంచినీటి సరఫరా యధావిధిగా ఉంటుందని వివరించారు. సూర్యనగర్, రాజ్ నగర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాలకు రెండు రోజులపాటు నీటి సరఫరా ఉండదని ఆయన వెల్లడించారు. ప్రజలు తమతో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## కురుమలను ప్రభుత్వం ఆదుకోవాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న



**పాలేరు, మే 21 (నిఘా న్యూస్):** ఇటీవల పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలంల కాకరవాయి, సుద్దవాగుతండ, రాజారం గ్రామాలలో దాదాపు 300 పైగా గొర్రెలు వివిధ కారణాలచేత మృత్యువాత పడ్డాయి. జిల్లాలోనే అత్యధిక శాతం గొల్ల కురుమ సోదరులు తిరుమలయపాలెం మండలంలో గొర్రెల పెంపకం ద్వారా జీవనం సాగిస్తున్న యాదవ సోదరులకు వారి జీవనాధారం మైన గొర్రెలు ఇటీవల దాదాపుగా 300 పైనే మృత్యువాత పడి మండలాల్లోని యాదవ కుటుంబాలకు 30 లక్షల మేర నష్టం వాటిల్లింది. ఈ విషయం తెలిసిన వెంటనే బిఆర్ఎస్ పార్టీ పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, యాదవ కుటుంబాలకు తక్షణ సహాయంగా రెండు లక్షలు ఆర్థిక సహాయం అందించారు. ఇప్పటివరకు ప్రభుత్వం యాదవ కుటుంబాలకు ఎటువంటి సహాయం అందించలేదని వెంటనే ప్రభుత్వం స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వం నుండి సహాయం అందే విధంగా చేసి యాదవ్ కుటుంబాలను ఆదుకోవాలని మండల అధ్యక్షులు వీరన్న కోరారు.

## మేడ్చల్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**మేడ్చల్, మే 21 (నిఘా న్యూస్):** భారత రత్న,భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి వేడుకలను మేడ్చల్ పట్టణంలో మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడేమహేష్ కురుమ మాట్లాడుతూ అతి పిన్న వయస్సులో భారత దేశ ప్రధాన మంత్రిగా పని చేసారని,భారత దేశంలో శాస్త్ర సాంకేతిక రంగాన్ని మొదటగా దేశంలో అమలు పర్చిన ఘనత రాజీవ్ గాంధీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల కాంగ్రెస్పార్టీఅధ్యక్షులు గోమారం రమణారెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మున్సిపల్కౌన్సిలర్స్ నడికొప్పు నాగరాజు ముదిరాజ్(చాపరాజు), కౌడే మహేష్ కురుమ,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురం సత్యనారాయణ, ఎన్ ఎస్ యు ఐ నాయకులు లవంగు రాకేష్ వంజరి,గుండ శ్రీధర్ కురుమ,కాంగ్రెస్ పార్టీ నాయకులురామన్నగారిసంతోష్గౌడ్,సుదర్శన్ రెడ్డి,శ్యాంరావు, వరదా రెడ్డి,రంజిత్, వరుణ్,విజయేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమెందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి ఆధ్వర్యంలో పాలకుర్తిలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు దొంగరి మహేందర్,మండల ప్రధాన కార్యదర్శి మారం రవి కుమార్, నిరంజన్ రెడ్డి,సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రామారావు,పట్టణ అధ్యక్షులు పబ్బా సంతోష్,పులి శ్రవణ్ కుమార్ తదీతరులు పాల్గొన్నారు.

*-పాలకుర్తి మే 21 (నిఘా న్యూస్):*

# శీనన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించన్నా: తీన్మార్ మల్లన్న



**ఖమ్మం, మే 21 (నిఘా న్యూస్):** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును కేసీఆర్ ముక్కు నెలకు రాసినా ఆపలేరని, లక్షా పాతికవేల మెజారిటీతో ఘన విజయం సాధిస్తారని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. తీన్మార్ మల్లన్నపై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, గత ముఖ్యమంత్రి నియంత పోకడను, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకు, వేలెత్తి చూపినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి, తిప్పిన పోలీస్ స్టేషన్ తిప్పకుండా జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని అన్నారు. భార్యా బిడ్డలను హింసించారని కేసీఆర్ కు ఇంగిత జ్ఞానం లేదని, ఆయన తీరును సమ సమాజం హర్షించదని తెలిపారు. గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని, గట్టి పోటీ ఇచ్చారని కేసీఆర్ తిమ్మిని బమ్మి చేసి గట్టెక్కారని విమర్శించారు. ఈ ఉప ఎన్నిక బిఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. అన్నా.. పొంగులేటి శీనన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించి చట్టసభకు తీసుకెళ్లన్నా అని ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని కోరారు. బీఆర్ఎస్ వారు అమెరికా నుంచి అభ్యర్థిని దించారని, తాను చదివింది సర్కారు బడిలోనే అయినా వందమందికి విద్యా బోధన చేయిస్తున్నానని తీన్మార్ మల్లన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, సీపీఐ నాయకులు దండి సురేష్, జెడ్పీటీసీ బెల్లం శ్రీను, ఎంపీపీ బోడ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, రైట్ చాయిస్ అధినేత మెండెం కిరణ్ నాయకులు చావా శివరామకృష్ణ, నెల్లూరి భద్రయ్య, మద్ది మల్లారెడ్డి కొడాలి గోవింద రావు, కొప్పుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధురాలికి అంతిమ సంస్కారాలు





### అన్ని తానై నిర్వహించిన మాజీ జడ్పిటిసి నరసయ్య గౌడ్

**గంభీరావుపేట, మే 21 (నిఘా న్యూస్):** ఏ దిక్కు లేని వాళ్ళకి ఆ దేవుడే దిక్కని నమ్మి వచ్చిన అనాధ ఆశ్రమ వాసి మెరుగు రాజవ్వ (92) కి అన్నీ తానై స్వయంగా అంతిమ సంస్కారం నిర్వహించి మానవతా మూర్తికి మరో ప్రతిరూపంగా మా వృద్ధాశ్రమ నిర్వాహకులు మల్లు గారి నర్సయ్య గౌడ్ (మాజి జడ్పీటీసీ)ఆదర్శంగా నిలిచారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గత 18 సంవత్సరాల నుండి ప్రభుత్వం నుండి ఎలాంటి సహాయం పొందకుండా విరాళాల సేకరించ కుండా ఆత్మీయుల సహకారంతో స్వయంగా అన్నీ తానై అనాధ వృద్ధులకు ఆదరించి అక్కున చేర్చుకుని ఆశ్రయం కల్పిస్తూ స్వచ్ఛందంగా నిర్వహిస్తున్న మా అనాధ అభాగ్య వృద్ధాశ్రమంలో గత నాలుగు సంవత్సరాల నుండి ఆవాసముంటున్న మేర్గు రాజవ్వ సోమవారం రాత్రి పరమపదించారు. గత రెండు నెలల నుండి మంచం పైననే అనారోగ్యంతో బాధపడుతున్న రాజవ్వకు వైద్య సేవలతో పాటు నర్సయ్య గౌడ్ స్వయంగా అంతిమ శ్వాస వరకు సేవలు అందించారు. రాజవ్వ భర్త రక్త సంబంధీకులు ఎవరు లేనందున రక్తసంబంధం కన్నా మానవతా సంబంధమే పవిత్రమైనదిగా భావించి స్వయంగా రాజమ్మకు అంతిమ సంస్కారాలు లాంఛనంగా నిర్వహించారు. ఇప్పటివరకు ఆశ్రమంలో 25 మంది చనిపోగా నర్సయ్య గౌడ్ స్వయంగా దహన సంస్కారాలు నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ సందర్భంగా నర్సయ్య గౌడ్ రాజమ్మ మరణం పట్ల స్పందిస్తూ 1000 అశ్వమేధ యాగాల కన్నా లక్ష దేవాలయాల దర్శన భాగ్యం కన్నా అనాధ శవం అంతిమ సంస్కారం వల్ల కలిగే పుణ్యం పవిత్రమైందని అన్నారు. అభాగ్యులను ఆదరించడం ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించాలన్నారు. రాజమ్మ మృతి పట్ల వృద్ధాశ్రమంలోని వృద్ధులందరూ శోకసముద్రంలో మునిగిపోయారు. నర్సయ్య గౌడ్ సేవా భావానికి పలువురు మానవతావాదులు ప్రశంసలు అందిస్తూ ఆదర్శమూర్తిగా నర్సయ్య గౌడ్ ను అభినందించారు.

# రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయం

### మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, మే 21 (నిఘా న్యూస్):** కుత్బుల్లాపూర్ లో దివంగత ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ గాజుల రామారంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను శ్రీశైలం గౌడ్ కొనియాడారు. ఇందిరా గాంధీ మరణానంతరం అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ అనతి కాలంలోనే దేశంలో అనేక సంస్కరణలు తీసుకొచ్చి అభివృద్ధికి బాటలు వేశారని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఆయన తీసుకొచ్చిన సంస్కరణ మూలంగానే నేడు టెక్నాలజీ ఇంత అభివృద్ధి చెందిందని కాంగ్రెస్ హయాంలోని హైదరాబాదులో అనేక కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఏర్పాటయ్యాయని దాని మూలంగానే హైదరాబాద్ విశ్వ నగరంగా మారిందని శ్రీశైలం గౌడ్ అన్నారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాల సాధనకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన సాగుతుందని రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా మారనుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# కొండపాకలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**సిద్దిపేట, మే 21 (నిఘా న్యూస్):** గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండల పరిధిలోని రాజీవ్ రహదారి పక్కన వెలికట్ట శివారులోని కాంగ్రెస్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు, రవీంద్ర ,మాజీ సర్పంచ్ లింగరావు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో లింగరావు మాట్లాడుతూ చిన్న వయసులోనే భారతదేశానికి ఆరవ ప్రధానమంత్రిగా ఎన్నుకోబడిన రాజీవ్ గాంధీ దేశానికి ఎన్నో సేవలందించినటువంటి మహోన్నతమైన వ్యక్తి అని, ఆయన సేవలు చూసి జీర్ణించుకోలేని కొంతమంది తమిళనాడు టెర్ర లిస్టులతో చేతులు కలిపి మానవ బాంబులతో రాజీవ్ గాంధీని హతమార్చడం హేయమైన చర్య అని అన్నారు. ఇందిరా, రాజీవ్ గాంధీల ఆశయ సాధన కోసం సోనియా, రాహుల్ గాంధీలు పాటుపడుతుంటే బీఆరెస్, బీజేపి పార్టీలు రైతుల పట్ల మొసలు కన్నీరు కారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై బురదజల్లె విదంగా ప్రచారం చేయడం సిగ్గుచేటని అన్నారు. బీఆరెస్, బీజేపిలు ఎన్ని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎప్పుడు మిమ్మల్ని నమ్మరని ఎద్దేవా చేశారు. తెలంగాణలో రైతులు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటారని, ఆగస్టు పదిహేను నుండి రైతు తీసుకున్న క్రాఫ్ లోన్ బ్యాంకు ఖాతలో రెండు లక్షల రుణమాఫీ కాబడినట్లు టింగ్ టింగ్ మని మెసేజ్ వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, కోమ్ము మల్లికార్జున్, ప్రభాస్, సురేందర్, తదితరులు పాల్గొన్నారు. అంకిరెడ్డిపల్లి గ్రామంలో దివంగత భారతరత్న మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పూలమాల వేసి నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజవెల్లి సుదర్శన్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తాళ్లపల్లి అంజయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్, వార్డు మెంబరు కరేడపల్లి ప్రవీణ్ దృక్కుణాల కిషన్ రావు, మల్కేయ మల్లేశం, కాందూరి నాగరాజు అలెక్స్ సనువాలా హరిబాబు తలపాక చంద్రయ్య, దృక్కుణాల రాజు, రిక్కీ బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## వర్ష భావ పరిస్థితులపై కమిషనర్ సమీక్ష



**పహాడీషరీఫ్, మే 21 (నిఘా న్యూస్):** వర్షాల పట్ల సిబ్బంది, ప్రజలు అప్రమత్తంగా వుండాలని కమిషనర్ వాణి రెడ్డి సూచించారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అధికారులు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని ముంపు సమస్యలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు శిథిలావస్థకు చేరుకున్న ఇండ్లలో నివాసం ఉండరాదని తెలియజేస్తూ, మున్సిపల్ సిబ్బంది ఇదిలావస్థకు సంబంధించిన ఇండ్లను గుర్తించి తనకు నివేధిక ఇవ్వాలన్నారు. మున్సిపల్ పరిధిలోని ముంపు ప్రాంతాలను గుర్తించి ఇండ్లలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. వర్షపు నీరు ఆగడం, డ్రైనేజీ వంటి సమస్యల తలెత్తినా మున్సిపల్ కార్యాలయం లోని టోల్ ఫ్రీ నెంబర్ 7330877393కు కాల్ చేసి సమస్యలు తెలపాలన్నారు.

## ముస్తాబాద్ లో రాజీవ్ గాంధీ వర్ధంతి



**ముస్తాబాద్, మే 21 (నిఘా న్యూస్):** ముస్తాబాద్ మండల కేంద్రంలోనీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గజ్జల రాజు ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ దేశ ప్రధానిగా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన ఘనత భారతదేశం అగ్రస్థానంలో ఉండడానికి పునాదులు వేసిన మహనీయుడు రాజీవ్ గాంధీ అని పేర్కొన్నారు. సాంకేతిక రంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తెచ్చి ఐటి రంగాన్ని అభివృద్ధి పరిచారని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ప్రధాని అయి కూడా నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు తెలుసుకొని ఎప్పటికప్పుడు పరిష్కారం చేసేవారని వెల్లడించారు. సమ సమాజం నిర్మాణం కాంగ్రెస్ తోనే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నర్సయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు ప్రశాంత్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరేష్, చీకోడ్, మొర్రాయిపల్లె గ్రామశాఖ అధ్యక్షులు రమేష్,కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్, భాను మండల కోఆప్షన్ షాదుల్ పాప సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, ధర్మేందర్ కొండయ్య, కిషన్, ఆంజనేయులు తలారి నర్సింలు,రాజయ్య,బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల జాతర



**నారాయణపేట, మే 21 (నిఘా న్యూస్):** నిజాంపేట్ మండల కేంద్రంలో మంగళవారం అట్టహాసంగా బోనాల పండగ నిర్వహించారు. ప్రతి సంవత్సరం పౌర్ణమి సందర్భంగా బోనాల తీయటం సాంప్రదాయంగా వస్తుంది. పాడిపరిశ్రమ పశువులను చల్లంగా దీవించాలని తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ లింగారెడ్డి కాంగ్రెస్ సీనియర్ నేత రాధాకృష్ణ బీఆర్ఎస్ మాజీ సర్పంచ్ జగదీశ్వర్ చారి జలా శంకర్ నారాయణరెడ్డి ఎంపిటిసి సాయిరెడ్డి తమ్మల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## పేదింటి పెళ్లికి పుస్తె మెట్టెలు అందజేత



**అబ్దుల్లాపూర్ మెట్, మే 21 (నిఘా న్యూస్):** అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలోని జేఎన్ ఎన్ యుఆర్ ఎం కాలనీలో నివాసం ఉండే సురేఖ నిరుపేద రాలు భర్తని కోల్పోయి పేదరికంలో జీవనం సాగిస్తోంది. తన కుమార్తెకు వివాహం కుదిరిందని సురక్ష సంగంను సాయం చేయమని అభ్యర్థించిన వెంటనే స్పందించిన సురక్ష సేవా సంఘం గ్రూప్ సభ్యుల నుండి విరాళాలు సేకరించి పేదింటి ఆడబిడ్డ వివాహానికి పుస్తె మెట్టెలు కానుకగా అందజేశారు.

## ధర్మారంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**ధర్మపురి, మే 21 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో భారత మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ 33వ వర్ధంతినీ ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూల మాలవేసి కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ.. ప్రధానిగా రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలను కొనియాడారు. అనంతరం స్థానిక సంజీవని ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొడారి హనుమయ్య, దేవీ జనార్ధన్, కాడే సూర్యనారాయణ, పాలకుర్తి రాజేశం గౌడ్,ఓరెం చిరంజీవి, బొడ్డుపల్లి నాగరాజు, నారా లక్ష్మణ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సన్న వడ్లకే బోనస్ ప్రకటనపై బిఆర్ఎస్ నిరసన



## మండల పట్టణ అధ్యక్షులు సురేందర్ రావు నరసింహారెడ్డి

ముస్తాబాద్ మే 21(నిఘా న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వం సన్నపు వడ్లకు మాత్రమే రూ 500 రూపాయలు బోనస్ ఇస్తామన్న ప్రకటనపై బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్ర పార్టీ జిల్లా కమిటీ ఆదేశాల మేరకు పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల,పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ వరి ధాన్యం ఎంత పండించిన రూ. 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీ ఏమైందని విమర్శించారు. అలవి కానీ హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి గద్దెనేక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఇచ్చిన హామీని విస్మరించడం బాధాకరమన్నారు. నెలరోజుల క్రితం నిజామాబాద్ లో జరిగిన బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వడ్లకు రూ .500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కానీ అందుకు విరుద్ధంగా కేబినెట్ మీటింగ్ లో సన్నపు వడ్ల కు మాత్రమే 500 బోనస్ ఇస్తామనడం రైతులను మోసం చేయడమే అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అంటేనే నమ్మించి మోసం చేయడం దగా చేయడం అని ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంగా ప్రజల గొంతుకగా రైతులకు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ రైతుల పక్షాన ఉద్యమిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సర్వర్ పాషా,మల్లేష్,సంతోష్ రావు, ఎల్లం, భరత్,రాజు, యూత్ నాయకులు మనోహర్, స్వామి, కోడే శ్రీనివాస్, గుండవేని సతీష్,బాలయ్య, జహంగీర్, యాదగిరి, నర్సయ్య, తిరుపతి సోషల్ మీడియా వారియర్స్ వెంకటేష్, నందు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు వరం వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం



- సెట్విన్ లో శిక్షణ పొందిన విద్యార్థులకు పరీక్షలు
- పరీక్షలను పరిశీలించిన సెట్విన్ ఎం.డి.వేణుగోపాల్ రావు

మేడిపల్లి, మే 21 (నిఘా న్యూస్): తెలంగాణ యూత్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ లో వివిధ వృత్తి, విద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొందిన విద్యార్థులకు నిర్వహించిన పరీక్షలు, వ్రాయు విధానాన్ని సెట్విన్ ఎం.డి వేణుగోపాల్ రావు, మేడిపల్లి సెంటర్ ఇంచార్జ్ వనజ పరిశీలించారు. సెట్విన్ శిక్షణ కేంద్రంలో కంప్యూటర్, బ్యూటిషియన్, ఫ్యాషన్ డిసైనింగ్, ఏసీ, ఫ్రిడ్జ్, మొబైల్ రిపేరింగ్, మగ్గం వర్క్స్, జ్యూట్, పేపర్ బ్యాగ్ మొదలైన కోర్సులలో నగరంలోని వివిధ కేంద్రాలలో శిక్షణ పొందిన సుమారు 450 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని పిఎంసి లోని సెట్విన్ సెంటర్ లో పరీక్షలు రాస్తున్నారని వనజ తెలిపారు. మూడు రోజుల పాటు జరిగే ఈ పరీక్షల నిర్వహణకు విద్యార్థులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించామని, పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు సర్టిఫికేట్ అందజేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చే వారం నుండి కొత్త బ్యాచ్ లకు శిక్షణ తరగతులు ప్రారంభించడం జరుగుతుందని నగరంలోని నిరుద్యోగ యువతీ యువకులు, మహిళలు ఆసక్తి కలిగిన వారు అవకాశాన్ని వినియోగించుకొని వృత్తివిద్యా, నైపుణ్య కోర్సులలో శిక్షణ పొంది తాము ఎంచుకున్న రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించా లన్నారు.

# రాజీవ్ హయాంలో విప్లవాత్మక మార్పులు



## బడంగ్ పేట్ మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి

బాలాపూర్, మే 21 (నిఘా న్యూస్): స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశ ప్రధానిగా ఐటీ, కంప్యూటర్ రంగాలను ప్రోత్సాహించారని దానితోనే దేశంలో ఐటీ విప్లవం వచ్చిందని బడంగ్ పేట్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా కార్పొరేషన్ అధ్యక్షులు బొయపల్లి గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజీవ్ గాంధీ అనేక సంస్కరణలు తీసుకొచ్చారని 18 సంవత్సరాలు గల వారికి ఓటు హక్కు, స్థానిక సంస్థలకు రాజ్యాంగ సాధికారత, ఎన్నికలలో మహిళలకు రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి యెల్మెటి అమరేందర్, బంగారు సత్యనారాయణ, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, బండారి మనోహర్, బాలు నాయక్, రాళ్లగూడెం సంతోషి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అమృతా నాయుడు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొయపల్లి రాఘవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు మర్రి హన్మంత రెడ్డి, పుట్టగల్ల జగన్, బోయపల్లి వెంకట్ రెడ్డి, రవికాంత్ రెడ్డి, నిండు శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, రే కర్రే కృష్ణ, వినోద్ నాయక్, విజయ్ కుమార్, సామ వరుణ్, కుమార స్వామి, సుభాన్ యాదవ్, జంగయ్య, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై ప్రత్యేక అధికారి సమీక్ష




## రైతుల సమస్యలపై తక్షణం స్పందించాలి

నారాయణపేట, మే 21 (నిఘా న్యూస్): రైతుల నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని నారాయణపేట జిల్లా ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా ఆదేశించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి జిల్లా వ్యవసాయ శాఖ, సివిల్ సప్లై, పి ఎస్ ఈ ఎస్, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులతో వరి కొనుగోళ్ల పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లు ఇంకా ఎన్ని రోజులు జరుగుతాయని, ఇంకా ఎంత వరి ధాన్యం రైతుల వద్ద ఉండవచ్చని అధికారులను ప్రశ్నించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన 107 కొనుగోలు కేంద్రాలకు ఇచ్చిన ధాన్యం సేకరణ లక్ష్యం పూర్తి చేశారా అని అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలలో ఏమైనా సమస్యలు ఉంటే క్షేత్రస్థాయిలోనే పరిష్కరించుకోవాలని ఆమె సూచించారు. ఈ నెలాఖరు వరకు కేంద్రాలను కొనసాగించాలని, ధాన్యం సేకరణ ను వేగవంతం చేయాలని తెలిపారు. అయితే ఇప్పటి వరకు జిల్లాలోని కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి 32 వేల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇంకా వెయ్యి మెట్రిక్ టన్నుల ధాన్యం విక్రయానికి వచ్చే అవకాశం ఉందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్ సమీక్షలో తెలుపగా, కేంద్రాలలో అవసరమైనన్ని గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలి ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా అధికారులకు సూచించారు. తేమ శాతం ఎక్కువ ఉన్న ధాన్యం వస్తే ఎండ బెట్టిన తర్వాత కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించే క్రమంలో ఏమైనా ఇబ్బందులు వస్తున్నాయా అని ఆమె అడిగి తెలుసుకున్నారు. ధ్యానం సేకరణ ను వేగంగా చేసి ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆమె సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, సివిల్ సప్లై డిఎం దేవదాస్, డీఎస్ఓ సుదర్శన్, డిఆర్డిఓ రాజేశ్వరి, స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి భారతి తదితరులు పాల్గొన్నారు. కాగా అంతకు ముందు జిల్లా ప్రత్యేక అధికారి శ్రుతి ఓజా నారాయణపేట జిల్లా పరిధిలోని మరికల్, ధన్వాడ మండల కేంద్రాల్లోని పి ఎస్ ఈ ఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న వరి కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



వలిగొండ, మే 21 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో నల్లగొండ వరంగల్ ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు అధిక సంఖ్యలో ఓటు వేసి గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల్ కోర్ కమిటీ సభ్యులు బండారు నరసింహారెడ్డి సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి ఓబిసి మండల అధ్యక్షులు కనకాచారి కసర బోయిన లింగయ్య ఆవుల అంజయ్య ఆవుల సత్యనారాయణ కసర బోయిన నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై ప్రత్యేక నిఘా

### స్ట్రాంగ్ రూమ్ ల భద్రతను పర్యవేక్షించిన కలెక్టర్





సంగారెడ్డి, మే 21 (నిఘా న్యూస్): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా రుద్రారం గీతం యూనివ్సిటీలో ఈ విఎం స్ట్రాంగ్ రూమ్ ల గట్టి భద్రత ఉంచాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సూచించారు. మంగళవారం ఈ విఎంలు బద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల భద్రతను పరిలించారు. ఈసందర్భంగా అమే మాట్లాడుతూ జహీరాబాద్ పార్లమెంట్ నియోజవర్గంలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద ఉన్న భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సంబధిత అధికారులకు తగు సూచనలు చేశారు. గీతం యూనివర్సిటీకళాశాలలో స్ట్రాంగ్ రూమ్ లలో భద్రపరిచిననారాయణఖేడ్, అందోల్, జహీరాబాద్ ఎల్లారెడ్డి, కామారెడ్డి బాన్సు వాడ జుక్కల్ అసెంబ్లీ సెగ్మెంట్‌లకు సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పోలీస్ భద్రతను, సీసీ కెమెరాల పనితీరును, కంట్రోల్ రూమ్ రికార్డులను, పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణను ప్రత్యేక సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నిమ్జ్ ప్రత్యేకాధికారి రవీంధర్ రెడ్డి సెర్వెయర్ కోటేశ్వరావు, ఎఆర్ఓ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వేసవి శిక్షణ శిబిరంలో.. విద్యార్థులకు పండ్లు అందజేత





భువనగిరి, మే 21 (నిఘా న్యూస్): వలిగొండ పట్టణ కేంద్రంలో శ్రీ వెంకటేశ్వర ప్రజా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్లో నిర్వహిస్తున్న వేసవికాల శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు హై స్కూల్ మార్నింగ్ వాకర్స్ అసోసియేషన్స్ వారి ఆధ్వర్యంలో మంగళవారం దాత బల్గురి నరేష్ రెడ్డి అరటి పండ్లు గుడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వలిగొండ హై స్కూల్ హెచ్ఎం సుంకోజు భాస్కర్ చారి అధ్యక్షులు బచ్చు శ్రీనివాస్ పోలేపాక బిక్షపతి ఉప్పునూతల సత్యం సార్ నాగేల్లి వలి పబ్బు స్వామి గౌడ్ ఎడవల్లి అనిల్ పోలేపాక రాజేష్ మారోజు అనిల్ వ్యాయామ ఉపాధ్యాయులు గండమల్ల స్వామి రాజ్ ఎక్కల దేవి మల్లేష్ క్యాంప్ ఇన్చార్జులు పోలేపాక సాయికుమార్ మచ్చగిరి రజిత వాకర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి




విశాఖపట్నం, మే 21 (నిఘా న్యూస్): స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతిని విశాఖలోమంగళవారం నిర్వహించారు. విశాఖపట్నంలోని రాజీవ్ స్మృతి భవన్, రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీసీసీ ప్రతినిధి సయ్యద్ అబిధా పరిశోధన విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ విజయ్ చంద్ర జమ్మలమడుగు ఇంచార్జ్ పాశర్ల ప్రసాద్ 72వ వార్డు మాజీ కార్పొరేటర్ పాశర్ల వసంత కళ్యాణి తదితరులు పాల్గొన్నారు. దేశానికి రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు.

## సాయి దీపికకు గ్రామస్తుల అభినందనలు



ధర్మపురి, మే 21 (నిఘా న్యూస్): నియోజకవర్గంలోని ధర్మారం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన పులకొల్ల సాయి దీపిక ఈసెట్ లో సత్తా చాటింది. వరంగల్ లోని ప్రభుత్వ కళాశాలలో సాయి దీపిక పాలిటెక్నిక్ పూర్తి చేసింది. కొత్తూరు గ్రామానికి చెందిన పులకొల్ల మల్లేశం కూతురు పులకొల్ల సాయి దీపిక ఈసెట్ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో సత్తా చాటింది. బోర్డు వెల్లడించిన ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 28వ ర్యాంక్, ఇంటిగ్రేటెడ్ లో 170వ ర్యాంక్ సాధించింది. విద్యార్థిని సాయి దీపిక ర్యాంకు సాధించడం పట్ల ఆమె తల్లిదండ్రులు, గ్రామస్తులు అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

### తీన్మార్ మల్లన్న అధిక మెజార్టీతో గెలిపించాలి



ములుగు, మే 21 (నిఘా న్యూస్): జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తీన్మార్ మల్లన్న రాష్ట్ర కమిటీ సభ్యుడు ములుగు జిల్లా ఇన్చార్జ్ అచ్చునూరి కిషన్ అధ్వర్యంలో మంగళవారం ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులను, సిబ్బంది'ని ఓటు అభ్యర్థిస్తూ ఈ నెల 27 న జరిగే ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, వామపక్ష పార్టీలు, తెలంగాణ జన సమితి, న్యూడెమోక్రసీ,పిఆర్ టియు ,టిఎస్ యుటిఎస్ ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగ సంఘాలు, ప్రజా సంఘాల మద్దతుతో మీ ముందుకు వస్తున్నా ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న'కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషన్ తో పాటు యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు మధు, కోటి, అశోక్ శ్రావణ్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం




ముస్తాబాద్, మే 21 (నిఘా న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం నామపూర్ మోడల్ పాఠశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ అరుణ్ కుమార్ ఒక ప్రకటనలో కోరారు. ఆంగ్ల మాధ్యమంలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ,ఎంఈసీలో గ్రూపుకు 40 చొప్పున సీట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి సుదర్శన హెూమం



తూప్రాన్. మే 21 (నిఘా న్యూస్): తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలోని రామాలయం సమీపంలో వెలసిన అతి పురాతన శ్రీ కూర్మ నారసింహస్వామి దేవాలయంలో గత రెండు రోజులుగా పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. రెండవ రోజు స్వామివారి అభిషేకం హనుమాన్ ఆకు పూజ చందన విలేఖనము సుదర్శన హెూమం పూజా కార్యక్రమాలను అర్చకులు ప్రవీణ్ ఆధ్వర్యంలో శ్రీ కుర్మా నసింహస్వామి 41వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఘన చరిత్ర గల దేవాలయానికి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి వారి కోరికలను తీర్చుకుంటున్నారు. బుధవారం స్వామి వారి కళ్యాణ మహెూత్సవం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామివారి కృపాకటాక్షాలు స్వీకరించి అనంతరం మహా అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించారని కోరుచున్నాము. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీచూర్ణం విద్యాసాగర్, అహెూబిలం హరి ప్రసాద్, కంటాయపాలెం వేణుగోపాల్, గడ్డం ప్రశాంత్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సుజల దాత సిఎన్ రెడ్డికి సన్మానం



వలిగొండ, మే 21 (నిఘా న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అరూరు గ్రామం లో మల్లికార్జున స్వామి కళ్యాణ మహెూత్సవానికి హాజరైన ఆరూరు సుజల దాత బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సీ ఎన్ రెడ్డిని మల్లికార్జున స్వామి యాదవ సమితి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజీవ్ సేవలు మరువ లేనివి: వెంకటేష్ యాదవ్



మల్కాజిగిరి, మే 21 (నిఘా న్యూస్): భారత దేశానికి దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువ లేనివని కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ అన్నారు. ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాల యంలో దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి పురస్కరిం చుకుని ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి రాజీ వ్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వెంకటేష్ యాదవ్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీనే భారత దేశానికి కంప్యూటర్ ను పరిచయం చేశారని చెప్పారు. ఆయన ఆనాడు అమలు చేసిన సంస్కరణలు, సాంకేతిక విప్లవం కారణంగానే భారత దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుం దన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో నిరుద్యోగ సమస్యను తగ్గించడంతో పాటు, దేశ రక్షణను పెం పొందించవచ్చునని నమ్మిన ముందు చూపు ఉన్న గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు. రాజీవ్ గాంధీ లేని లోటు తీర్చలేని దన్నారు. రాజీవ్ ఆశయాల సాధనకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అంకితం కావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు నేతలు జీఎన్ వీ సతీష్ కుమార్,బి కే శ్రీని వాస్, సంతోష్ రాందాస్, ఆనం ద్ బాబు, శంకర్ రావు, ఫరీద్,కన్నా, పార్థ సారథి, నరేష్,అజమ్, ఇస్తారి, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలర్పించిన మహానేత

### రాజీవ్ చిత్ర పటానికి ఎమ్మెల్యే నివాళులు



**పెబ్బేరు, మే 21 (నిఘా న్యూస్):** దేశం కోసం ప్రాణాలను అర్పించిన మహానేత, దివంగత రాజీవ్ గాంధీ అని వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి కొనియాడారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని హైదరాబాద్ గాంధీ భవన్ లో జరుపుకున్నారు. రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఎమ్మెల్యే నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు ఇచ్చిన కుటుంబం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీదన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం కోసం సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు.



కొండపాక మండల కేంద్రంలో మంగళవారం అనారోగ్యంతో మృతి చెందిన దేవులపల్లి సత్తయ్య నిరుపేద కుటుంబానికి జెడ్పీటీసీ అనంతుల అశ్విని పది వేల సాయాన్ని అందించారు. ఆయన వెంట బీఆరెస్ నాయకులు లక్ష్మరెడ్డి, వెంకటేష్,తదితరులు ఉన్నారు.
*-కొండపాక, మే 21 (నిఘా న్యూస్):*

## ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



**వలిగొండ, మే 21 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం అరూరు గ్రామంలో బోళ్ల శేఖర్ అనారోగ్యంతో హాస్పిటల్ లో చేరినందున హాస్పిటల్ ఖర్చుల కోసం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో ఎల్ఓసి చెక్కు రెండు లక్షల 50 వేలు ఇప్పించడం జరిగింది. అట్టి చెక్కును మంగళవారం శేఖర్ కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల కోర్ కమిటీ సభ్యులు బండారు నరసింహారెడ్డి సింగల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి మండల ఓబీసీ అధ్యక్షులు కనకాచారి ప్రైమరీ స్కూల్ మాజీ చైర్మన్ ఆవుల అంజయ్య గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బండారు మహిపాల్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల సత్యనారాయణ లింగయ్య యాదవ్ మాజీ సర్పంచు చమ్మయ మాజీ ఎంపిటిసి చంద్రయ్య బండ లింగస్వామి యూత్ కాంగ్రెస్ నాయకులు ఎలిమినేటి సంతోష్ బత్తిని వెంకటేష్ కసర బోయిన నరసింహ సుక్క రామచందర్ కొల్లూరి రామచందర్ జింకల స్వామి గడ్డల కృష్ణ జనుకల కుమార్ జినుకల చిన్న సాలయ్య వల్లపు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ మద్దతు కోరిన తీన్మార్ మల్లన్న






**ఖమ్మం, మే 21 (నిఘా న్యూస్):** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వాలని కోరుతూ మంగళవారం తీన్మార్ మల్లన్న సిపిఐ కార్యాలయానికి వెళ్లారు.సిపిఐ కార్యాలయానికి వచ్చిన తీన్మార్ మల్లన్నకు సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు, ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తనకు మద్దతి ఇచ్చిగెలిపిస్తేప్రజాసమస్యలపరిష్కారం కోసం, నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మండలిలో తన వానిని వినిపిస్తానని మల్లన్న తెలిపారు. ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో తీన్మార్ మల్లన్నకు సిపిఐ సంపూర్ణ మద్దతిస్తుందని భాగం హేమంతరావు, పోటు ప్రసాద్ తెలిపారు. ప్రశ్నించే గొంతుకైనా తీన్మార్ మల్లన్నకు పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని వారు కోరారు.

## గంగమ్మ తల్లి భక్తులకు మజ్జిగ పంపిణీ

### పతంజలి యోగ బృందం చంద్రమౌళి



**తిరుపతి, మే 21 (నిఘా న్యూస్):** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి గంగ జాతర సందర్భంగా మంగళవారం ఉదయం పతాంజలి యోగా టీం చంద్రమౌళి ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగను పంపిణీ చేశారు. పతంజలి యోగ టీమ్ వారు అందరూ ఆరోగ్యంగా ఉండాలని మండుతున్న ఎండలకు తోడుగా వాతావరణ కాలుష్యానికి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని స్థానిక మున్సిపల్ పార్కులో యోగా చేస్తూ ప్రజలలో భక్తి భావాలను నింపేందుకు ఆదివారం పూట సత్సంగంలో ప్రవచనాల చేస్తూ నేడు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతర మహోత్సవం సందర్భంగా భక్తులకు మజ్జిగ ను పతాంజలి యోగి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.

# అన్ని రకాలకు బోనస్ చెల్లించాలి



- కేవలం సన్న వడ్లకు 500 బోనస్ బోనాస్ ఇస్తామనడం సిగ్గుచేటు
- ఏఎంసీ మార్కెట్ కమిటీ ముందు బారాస నాయకుల నిరసన

**గంభీరావుపేట, మే 21 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు రైతులు పండించిన వరి ధాన్యానికి కింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి. ఇప్పుడు కేవలం సన్న వడ్లకు బోనస్ ఇస్తామనడం సిగ్గుచేటని బారాస నాయకులు ఆరోపించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ముందు బారాస పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట్ యాదవ్, నాయకుల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీ మేరకు యాసంగి ధాన్యానికి క్వింటాల్ కు రూ. 500 బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రభుత్వ మద్దతు ధర కన్నా క్వింటాల్కు రూపాయలు 500 బోనసిస్తామని ప్రకటించారని అది ఇప్పటివరకు కార్యారూపం దాల్చలేదని విమర్శించారు. రైతులకు అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారని అన్నారు. రైతులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయకపోతే ఊరుకునేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, ప్రధాన కార్యదర్శి గంధ్యడపు రాజు, నాయకులు వంగ సురేందర్ రెడ్డి కొమిరి శెట్టి లక్ష్మణ్ గోగు లింగం యాదవ్ ఎగదండీ స్వామి,గడ్డి హరీష్ ఎడబోయిన రాజు కిషన్ రావు ఎగదండీ రవి వెంకట్రాజం దోసల రాజు నాగరపు దేవేందర్ మీను తదితరులు పాల్గొన్నారు.

# యువత భవిష్యత్తుకు.. పునాదులు వేసిన రాజీవ్ గాంధీ



### రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయం

**రాజేంద్రనగర్, మే 21 (నిఘా న్యూస్):** మాజీ ప్రధాని దివంగత నేత రాజీవ్ గాంధీ దేశానికి అందించిన సేవలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత కోరని దయానంద్ (డేవిడ్) అన్నారు. రాజీవ్ గాంధీ 33వ వర్ధంతిని పురస్కరించుకుని రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ టీచర్స్ కాలనీలోని పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమానికి దయానంద్ ముఖ్య అతిథిగా హాజరైన ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దయానంద్ మాట్లాడుతూ..భారత ఆరవ ప్రధాని రాజీవ్ గాంధీ తన తల్లి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మరణానంతరం తన 40 ఏళ్ల వయస్సులో దేశానికి ప్రధాని అయ్యారని తన పదవీ కాలంలో రాజీవ్ దేశాభివృద్ధి కోసం పలు గొప్ప నిర్ణయాలు తీసుకున్నారని అవి నేడు ఎంతో నిరూపితమయ్యాయని అన్నారు.రాజీవ్ గాంధీ 1986లో జాతీయ విద్యా విధానాన్ని దేశమంతటా విస్తరించే ప్రయత్నం చేశారు. ఇందులో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయాలను స్థాపించారు.రాజీవ్ గాంధీ దేశంలో సైన్స్ అండ్ టెక్నాలజీని ఎంతగానో ప్రోత్సహించారని దేశంలో కంప్యూటర్ల వినియోగానికి ఊతమిచ్చారని సూపర్ కంప్యూటర్ల రూపకల్పనకు ప్రోత్సాహాన్ని అందించారని గుర్తు చేశారు.దేశ ఆర్థిక వ్యవస్థను సరళీకృతం చేసేందుకు రాజీవ్ ప్రయత్నించాడు. పారిశ్రామిక ఉత్పత్తిని పెంచేందుకు అనేక కార్పొరేట్ సంస్థలకు రాయితీలను అందించి యువతకు ఉపాధి కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందన్నారు.నేటి రాజకీయ నేతలు ఆయన చూపిన బాటలో నడుస్తూ రాజీవ్ ఆశయ సాధనకు కృషి చేయాలని అన్నారు. కోరని ఉదయ్ కిరణ్ రమేష్ పందు కాంగ్రెస్ పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ఎస్టీలకు 10 సీట్లు

### జూన్ 6 వరకు అవకాశం

### గడువులోగా దరఖాస్తు చేసుకోండి జిల్లా కలెక్టర్





**యాదగిరిగుట్ట, మే 21 (న్యూస్ న్యూస్):** యాదగిరిగుట్ట పట్టణంలోని ఎస్.వీ.ఎన్ బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ఎస్టీలకు ఉచిత బోధన, వసతి కోసం 10 సీట్లను కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు జండగే తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరానికి గిరిజన బాల, బాలికలకు ఎస్.వీ.ఎన్ బెస్ట్ అవైలబుల్ స్కూల్లో ప్రవేశానికి గాను కేటాయించిన పది సీట్లలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఐదు సీట్లు, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు మూడు సీట్లు, 8వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు రెండు సీట్లు కేటాయించారని ఆయన చెప్పారు. దరఖాస్తు ఫారాలను యాదాద్రి భువనగిరి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయం నుంచి ఉచితంగా పొందవచ్చునని ఆయన వివరించారు. పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 6 సాయంత్రం లోగా కార్యాలయంలో సమర్పించి రసీదు పొందాలని చెప్పారు. దరఖాస్తు తో పాటు కుల, ఆదాయ, స్థానిక ధ్రువీకరణ పత్రములు జత చేయాలని చెప్పారు. వార్షిక ఆదాయము గ్రామీణ ప్రాంతాల వారికి రూ.1.5 లక్షలు పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షలకు మించి ఆదాయం ఉండరాదని చెప్పారు. ఆధార్ కార్డు, రేషన్ కార్డు ప్రస్తుతము చదువుతున్న పాఠశాల నుండి పొందిన బోనఫైడ్ సర్టిఫికెట్, రెండు లేటెస్ట్ పాస్పోర్ట్ సైజు ఫోటోలు, గెజిటెడ్ అధికారి సంతకంతో జతపరచవలనని చెప్పారు. ఆసక్తి గల గిరిజన బాలుర, బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గడువు తదుపరి అందిన దరఖాస్తులు స్వీకరించబడవని చెప్పారు. ఇతర సమాచారం కోసం జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

# పిక్కలు పీకుతున్న కుక్కలు

- వాహనదారులను వెంటాడి కరుస్తున్న వైనం
- ఐదు నెలల్లో 205 కేసులు నమోదు
- కుక్కల సంతతి నివారణపై పట్టింపు కరువు



**గంభీరావుపేట, మే 21 (నిఘా న్యూస్):** రోజు రోజుకు పెరిగిపోతున్న కుక్కల బెడదతో జనం హడలిపోతున్నారు. బాబోయ్ కుక్కలంటూ అటు వైపు వెళ్లా లంటే వాహనదారులు సైతం భయపడిపోతున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ప్రధాన రహదారులు, వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ రోడ్డ పక్కన నడుచుకుంటూ వెళ్తున్న వారిపై దాడులు చేస్తున్నాయి. అలాగే ఇళ్ల ముందు ఆడుకుంటున్న పిల్లలు, రాత్రి వేళల్లో ఇళ్ల ముందు పడుకుంటున్న వారిపై దాడి చేసి కరుస్తున్నాయి. అలాగే ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తున్నాయి. ఐదు నెలల కాలంలో మండల పరిధిలో ఉన్న రెండు ప్రభుత్వాస్పత్రుల్లో 205 వరకు కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. కుక్కల బారిన పడుతున్నవారిలో చిన్నపిల్లలు కూడా ఎక్కువగా ఉంటున్నారు. గంభీరావుపేట మండల కేంద్రంలో గత నెలలో ఒకేరోజు 8 మందిపై కుక్కలు దాడిచేసి తీవ్రంగా గాయపరిచాయి. తీవ్ర గాయాలైన కొందరిని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. నీరు, ఆహారం వెతుకుంటూ గ్రామ సమీ పాల్లో వస్తున్న జింకలు, నెమళ్లపై కూడా కుక్కల గుంపులు దాడి చేస్తుండడంతో మృత్యువాత పడుతున్నాయి. గొర్రెలు, పశువులపై దాడి చేస్తున్నాయి. కుక్కల నియంత్రణ చర్యలు కరువయ్యాయి. కనీసం వాటి సంతతి నివారణ చర్యలు కూడా చేపట్టడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

### అందుబాటులో వ్యాక్సిన్లు



**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుక్కకాటుకు రేబిస్ వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నాయి. కుక్క కాటు కేసులు పెరుగుతున్న నేపథ్యంలో వెంటనే చికిత్స చేసేందుకు సిబ్బందిని అప్రమత్తం చేశాం. కుక్క కరిస్తే నాటు వైద్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి తీసుకువస్తే తగిన చికిత్స చేస్తాం. ఐదు నెలల్లో 205 మంది చికిత్స పొందారు. డాక్టర్లు అందుబాటులో ఉండి వైద్యం అందిస్తున్నారు.**

*– వేణు గోపాల్ రెడ్డి, లింగన్నపేట పిహెచ్సి వైద్యాధికారి*

## స్ట్రాంగ్ రూమ్ లను తనిఖీ చేసిన కలెక్టర్




**విశాఖపట్నం, మే 21 (నిఘా న్యూస్):** ఏయూ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున మంగళవారం సాయంత్రం తనిఖీ చేశారు. పార్లమెంటు నియోజకవర్గం స్ట్రాంగ్ రూమ్ తో పాటు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్ట్రాంగ్ రూమ్లను పోలీసు జాయింట్ కమిషనర్ ఫక్కీరప్పతో కలిసి తనిఖీ చేశారు. ప్రతి గదికీ వేసిన తాళాలను, సీళ్లను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. సీసీ కెమెరాల పనితీరు, వాటి ద్వారా రికార్డయ్యే మానిటరింగ్ రూమ్ను పరిశీలించారు. భద్రతా సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వారి వెంట స్వతంత్ర, రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

## పాలకుర్తిలో రాజీవ్ వర్ధంతి వేడుకలు



**పాలకుర్తి, మే 21 (నిఘా న్యూస్):** భారత రత్న మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా పాలకుర్తి పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నివాళులు అర్పించారు పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి మాట్లాడుతూ" ఆధునిక భారతానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసమే బతికిన మహానేత, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని అన్నారు, ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజాప్రతినిధులు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ముఖ్యనాయకులు, యూత్ నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## 110 క్వింటాళ్ల.. పిడియస్ బియ్యం పట్టివేత



**ధర్మపురి, మే 21 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలంలో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 110 క్వింటాళ్ళ పిడిఎస్ బియ్యాన్ని టాస్క్ ఫోర్సు పోలీసులు మంగళవారం పట్టుకున్నారు.రామగుండము పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు, ఐపీఎస్.,(ఐజీ)ఆదేశాల మేరకు మంగళవారం రోజున పెద్దపల్లి జోన్ ధర్మారం పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ధర్మారం పట్టణం మార్కెట్ యార్డ్ ఏరియా లోని ఒక రేకుల ఇంట్లో నిల్వ ఉంచారనే పక్క సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించగా బ్యాగ్ లలో నింపి ఉన్న 110 క్వింటాళ్ల పిడియస్ బియ్యం దుదని తుఫాన్ సింగ్,చింతల సంపత్ లకి చెందినవి గా గుర్తించి స్వాధీన పరుచుకున్నారు.తదుపరి విచారణ నిమిత్తం ధర్మారం పోలీస్ స్టేషన్ కు అప్పగించారు. నిందితుడు చింతల సంపత్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. నిందితులపై ఎస్సై టి.సత్యనారాయణ కేసు నమోదు చేశారు.

## నీరుకుల్ల గ్రామంలో.. గౌడ కులస్తుల బోనాలు



**పెద్దపల్లి, మే 21 (నిఘా న్యూస్):** సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల గ్రామంలో గౌడ కులస్తులు నిర్వహిస్తున్న ఎల్లమ్మ తల్లి పట్నాలకు(బోనాలకు) గౌడ కులస్తుల ఆహ్వానం మేరకు హాజరు అయినా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గొట్టిముక్కల సురేష్ రెడ్డి గౌడ కులస్తులు నాయకులతో కలిసి ఎల్లమ్మ తల్లి బోనమెత్తుకుని నడిసి గౌడ కులస్తులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా గౌడ కులస్తులు సురేష్ రెడ్డిని శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పొన్నం చెంద్రయ్య పల్లెర్ల అజయ్ దాసరి వెంకటేష్ పొన్నం శ్రీనివాస్ ఆకుల శ్రీనివాస్ కోటగిరి విజయ్ పోగుల నరేష్ కొయ్యడ వేణు చిరంజీవి పల్లెర్ల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ బోనాలు



**పెద్దపల్లి, మే 21 (నిఘా న్యూస్):** ఈరోజు కాల్వశ్రీరాంపూర్ మండలంలోని కిష్టంపేట గ్రామంలో మరియు పెద్దపల్లి మండలంలోని అప్పన్నపేట గ్రామంలో శ్రీ.శ్రీ.శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి పట్నల మహోత్సవం సందర్భంగా బోనం ఎత్తుకున్న అనంతరం ఆలయాలల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావు అనంతరం ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే విజయరమణ రావు ని శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రంగశాయిపేటలో పట్టభద్రుల సమ్మేళనం

## మొదటి ప్రాధాన్యత గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి ఇవ్వండి: ఈటల



**వరంగల్, మే 21 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 42వ డివిజన్ రంగసాయిపేటలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్లో మంగళవారం ఏర్పాటుచేసిన 41, 42 డివిజన్ల పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్మించారు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఎమ్మెల్సీ పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా మాజీ మంత్రి ఈటెల రాజేందర్ ముఖ్యఅతిథిగా విచ్చేసినారు, ఈ కార్యక్రమానికి సభా అధ్యక్షతన షేర్ల అనిల్ కుమార్ వహించారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి ఈటల రాజేందర్ మాట్లాడుతూ ప్రజలకు హామీలిచ్చి వెన్నుపోటు పొడవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ దొందు దొందే. ఈ రెండు పార్టీలు ప్రజలు ముఖ్యంగా నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, విద్యార్థుల సమస్యలు పట్టవు. ఎన్నికల వేళ ఓట్లు వేయించుకునేందుకు అది చేస్తాం, ఇది చేస్తాం అని హామీలివ్వడం తప్ప వారి అవసరాలను ఏనాడూ పట్టించుకోరు. భారతీయ జనతా పార్టీలో చేరి తెలంగాణ ఉద్యమంలోనూ ముందు వరసలో నిలిచాడు తెలంగాణ ఏర్పాటు తర్వాత ప్రభుత్వ వైఫల్యాలను, విధానాల లోపాలను ఎత్తి చూపుతూ ప్రజల గొంతుకగా ఉన్నాడు. 2004-14 కాలంలో యూపీఏ పాలనలో వరస కుంభకోణాలతో అప్రతిష్ఠ పాలైన భారత ముఖచిత్రాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సమూలంగా మార్చారు. 2047 నాటికి భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపాలన్న సంకల్పంతో అహర్నిశలు కృషిచేస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్ఫూర్తితో పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాడని పట్టభద్రులకు సంబంధించిన అనేక రకాల సమస్యలపై పూర్తి అవగాహన, వాటిని పరిష్కరించాలన్న చిత్తశుద్ధి ఉన్న వ్యక్తిగా మీరు ఒక్క అవకాశం ఇవ్వండి. శాసనమండలిలో మీ గళం వినిపిస్తాడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకవుతాడు. మే 27న జరగనున్న వరంగల్ -ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో మీ మొదటి ప్రాధాన్యత ఓటును సీరియల్ నెం.1లో గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పేరు పక్కన '1' అంకెరాసి ఓటు వేయాలని ఈటెల రాజేందర్ కోరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ కో-ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, డాక్టర్ కాళీ ప్రసాద్, డాక్టర్ విజయ చందర్ రెడ్డి, మురళీధర్ గౌడ్ ప్రభాస్ సిద్ధం నరేష్ జిల్లా నాయకులు కర్నే రవీందర్ శ్రీరామోజు మొహనాచారి 41 వ డివిజన్ అధ్యక్షుడు కర్నే వాసు 42వ డివిజన్ అధ్యక్షుడు తాళ్ల పెల్లి అర్జున్ గౌడ్ 39 వ డివిజన్ అధ్యక్షుడు బోరిగం నాగరాజు బక్కి రంజిత్ ఆరె కార్తీక్ చాపల నాగరాజు కొండ్రెడ్డి నవీన్ రెడ్డి కంచ వంశీకృష్ణ దూడ పరమేష్ ఆవునూరి వంశీ, కిషన్ రిటైర్ ఉద్యోగస్తులు బిజెపి కార్యకర్తలు పట్టబద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలతో ఛీ కొట్టించుకున్న రేవంత్ రెడ్డి: ఈటల



**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీజేపీ నేత ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలతో ఛీకొట్టించుకున్న ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని విమర్శించారు. అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఎక్కువ అక్రమ డబ్బులు వసూలు చేసిందని విమర్శించారు. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌అనే స్వయంగా ఆర్ఆర్ ట్యాక్స్ గురించి చెప్పారంటే.. రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థం చేసుకోవాలన్నారు.

## పులివర్తిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష



**తిరుపతి, మే 21 (నిఘా న్యూస్):** తిరుపతి మహిళా యూనివర్సిటీలోని స్ట్రాంగ్ రూమ్ పరిశీలించడానికి మే14వ తేదీ వెళ్లిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై వైసీపీ మూకలు హత్యయత్నానికి ప్రయత్నించిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో గాయపడిన పులివర్తి నానిని పరామర్శించేందుకు మంగళవారం మదనపల్లి మాజీ ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆయన స్వగృహంలో కలిశారు. ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఓటమి భయంతోనే వైసీపీ దాడులకు తెగబడుతుందని వారు ఆరోపించారు. భారీ మెజార్టీతో పులివర్తి నాని గెలవబోతున్నారని కుండబద్దలు కొట్టారు. 30 ఏళ్ల చరిత్ర ను చంద్రగిరిలో తెలుగుదేశం పార్టీ తిరగరాయబోతుందని స్పష్టం చేశారు.

## కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన అధికారులు



**తిరుపతి, మే 21 (నిఘా న్యూస్):** పోల్డ్ ఈవీఎం లు భద్రపరచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ సెంటర్లను పరిశీలించి, మీడియా సెంటర్, పార్కింగ్ ఏర్పాట్ల కొరకు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మంగళవారం సాయంత్రం సదరు స్ట్రాంగ్ రూంల భద్రత పరిశీలించి, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాట్ల పై, మీడియా కేంద్రం, పార్కింగ్ ఏర్పాట్ల కొరకు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడుతూ భద్రత ఏర్పాట్లు, కౌంటింగ్ కొరకు బ్యారికేడింగ్ పక్కాగా ఉండాలని, మీడియా సెంటర్, పవర్ సప్లై నిరంతరంగా ఉండేలా జనరేటర్ తగు సామర్థ్యం ఉండేలా ఏర్పాటు ఉండాలని పలు సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాల కంట్రోల్ రూం నందు ఈవిఎం లను పరిశీలించారు. సందర్శకుల రిజిష్టర్ నందు సంతకాలు చేశారు. వీరి వెంట తిరుపతి రిటర్నింగ్ అధికారిని అదితి సింగ్, అదనపు ఎస్పీలు కులశేఖర్, వెంకట్రావు, విమల కుమారి, శ్రీనివాస రావు, ఎస్.ఈ ఆర్ అండ్ బీ మధుసూధన్ రావు, ఆర్డీఓ కిరణ్ కుమార్, నిషాంత్ రెడ్డి, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా సర్వే అధికారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దిరెడ్డిపై తప్పుడు ఆరోపణలు తగదు

### వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్ర ప్రసాద్



**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో ఎలక్షన్స్ యుద్ధం కొనసాగుతూనే ఉంది కౌంటింగ్ సమీపిస్తున్న వేళ నువ్వా నేనా అనే పోటీ కంటే తప్పు ఒప్పులు పైన ఒకరినొకరు అంతర్గత యుద్ధం చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో భాగంగా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి సంబంధించిన వార్త గత రెండు రోజులుగా హాట్ టాపిక్ వైసీపీ ఓడిపోతుందని ముందుగానే గ్రహించి మంత్రికి సంబంధించి వజ్రాలు, డబ్బులను ఇతర దేశాలకు ఎగుమతులు చేస్తున్నట్లు వస్తున్న వార్తపై వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆకుల గజేంద్రప్రసాద్ పలమనేరులో ఉన్న వైసీపీ కార్యాలయం నందు మీడియా సమావేశంలో స్పందించారు. ఆయన మాట్లాడుతూ ఓటమి భయంతో కూటమి తన గాడ్ ఫాదర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై తప్పుడు సమాచారాలు ఇస్తూ వ్యక్తిగత దుష్ప్రచారం చేస్తున్నారు. అంతేగాని ఆయన గురించి మాట్లాడే అర్హత ఎవరికీ లేదని ఘాటుగా స్పందించారు. ఓటమి భయంతో ఇటలీకి వెళ్లిన చంద్రబాబు నాయుడు తిరిగి వచ్చే పరిస్థితి ఇక లేదని తెలిపారు ఎవరు ఎన్ని మాట్లాడినా జూన్ 9 తమ నాయకుడు జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయడం తధ్యమని ఇదే క్రమంలో డిప్యూటీ సీఎం గా తన గాడ్ ఫాదర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రజలకు సేవ చేయడం పక్కాగా జరుగుతుందని తెలిపారు ఇంకోసారి తన గాడ్ ఫాదర్ గురించి ఎవరైనా మాట్లాడితే మర్యాదగా ఉండదని ఆకుల గజేంద్రప్రసాద్ కూటమి నాయకులకు ఘాటుగా హెచ్చరించారు.

## గంగమ్మ తల్లికి.. ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు పూజలు



**తిరుపతి, మే 21 (నిఘా న్యూస్):** ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని గంగమ్మ తల్లికి సారె సమర్పించి ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు మొక్కు కొన్నారు. తిరుపతి తాతయ్య గుంట నంగజాతాలను పేద, ధనిక తేడా లేకుండా అందురూ చేసుకునే పండుగ గంగజాతరుఆరణి శ్రీనివాసులు ఏళ్ళగా వస్తున్న ఆచారాన్ని తిరుపతి వాసులు భక్తి శ్రద్దలతో జరుపుకోవడం సంతోషంగా వుందని ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలే చూడాలని ఆరణి శ్రీనివాసులు తాతయ్యగుంట గంగమ్మ ను మొక్కుకొన్నారు. తెలుగుదేశం...బిజేపి బలపరిచిన జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు భక్తి శ్రద్ధలతో సారె సమర్పించారు. మంగళవారం జాతర సందర్భంగా ఆరణి శ్రీనివాసులు కుటుంబ సభ్యులతో కలిసి గంగమ్మకు సారె అందించారు. ఆలయ పూజారి అమ్మవారికి పూజలు నిర్వహించి ఆరణి కుటుంబాన్ని ఆశ్వీరదించారు. జాతర రోజు భక్తులతో కలిసి గంగమ్మ తల్లిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని ఆరణి శ్రీనివాసులు చెప్పారు. ప్రజలకు చిన్న ఇబ్బంది వచ్చినా గంగమ్మను మొక్కుకోగానే ఆ ఇబ్బందుల తొలగిపోతాయనే నమ్మకంతో ఏళ్ళగా జాతర ఆచారం కొనసాగుతూ వస్తోందని ఆయన అన్నారు. ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండేలా దీవించాలని గంగమ్మను కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయుకుటు కార్పోరేటర్ ఆర్సీ మునికృష్ణ, దొడ్డారెడ్డి రామకృష్ణా రెడ్డి, కంకణాల రజినీకాంత్ నాయుడు, గంగమ్మగుడి మాజీ ఛైర్మన్ భరణి యాదవ్, చిన్నీ, జనసేన నాయకులు దొడ్డారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, నెలవాయి మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు మందడపు నాగేశ్వర రావు



**మధిర, మే 21 (నిఘా న్యూస్):** నేటి రాజకీయాలకు కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు ఆదర్శనీయుడని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనమనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం మండల పరిధి మల్లవరం గ్రామంలో కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు మూడవ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అమరజీవి కామ్రేడ్ మందడపు నాగేశ్వరరావు విగ్రహం వద్ద నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సభలో కూనమనేని సాంబశివరావు మాట్లాడుతూ, ఎర్ర జెండాతోనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. అదే ఒరవడిని మందడపు నాగేశ్వరరావు అనుసరించి అందరికి మార్గదర్శకులు అయ్యారన్నారు. పేదల పక్షాన నిలబడి మల్లవరం గ్రామ ఎంపీటీసీగా గెలుపొందారున్నారు. ఈరోజు గ్రామంలో ఇన్ని వందల మందిని వర్ధంతి సభకు హాజరయ్యారంటే నాగేశ్వరావు పట్ల మీకున్న అభిమానం ఏమిటో ఈ జన సమూహాన్ని చూస్తే అర్థమవుతుందన్నారు. రాబోయే పంచాయితీ ఎన్నికల్లో మల్లవరం గ్రామ పంచాయతీ స్థానాన్ని కైవసం చేసుకోవాలన్నారు. అందుకు ప్రతి సిపిఐ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జిమ్ములు జితేందర్ రెడ్డి, బెజవాడ రవిబాబు, తోట రామాంజనేయులు, తాటి వెంకటేశ్వర్లు, పోటు కళావతి, అమరజీవి మందడపు నాగేశ్వరరావు సతీమణి మందడపు రాణి, సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, మండల సమితి నాయకులు, మల్లవరం గ్రామ శాఖ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి భక్తుల కోసం మజ్జిగ పంపిణీ





**తిరుపతి, మే 21 (నిఘా న్యూస్):** తిరుపతి శ్రీ తాతయ్యగుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా తిరుపతిలో మూడు రోజులపాటు సుమారు 1500 మందికి పైగా ఉచిత ప్రథమ చికిత్స కేంద్రం ద్వారా సేవలందించామని అలాగే మంగళవారం రోజు న గంగమ్మ తల్లి భక్తుల దాహార్తి కోసం ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశామని సంకల్ప హాస్పిటల్ డాక్టర్ సోమేశ్వర బాబు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సోమేశ్వర్ బాబు మాట్లాడుతూ పవిత్ర పుణ్యక్షేత్రమైన తిరుపతిలో తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి కాకుండా పక్క జిల్లాల నుంచి కూడా వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం వారి దాహార్తిని తెచ్చేందుకు ఉచితంగా హాస్పిటల్ యాజమాన్యం వారు మజ్జిగ పంపిణీ చేయడం జరిగిందని అలాగే గత మూడు రోజులు పాటు భక్తుల అందుబాటులో ప్రథమ చికిత్స కేంద్రంను ఏర్పాటు చేసి సుమారు 1500 ల మందికి పైగా భక్తుల ఆరోగ్యాన్ని పరీక్షించి వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా టిడిపి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మరియు ప్రముఖ వ్యాపారవేత్త జగన్నాథం మాట్లాడుతూ తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ జాతర మహోత్సవంలో సంకల్ప హాస్పిటల్ యాజమాన్యం వారు తలపెట్టిన ప్రథమ చికిత్స కేంద్రము భక్తులకు సేవ చేయాలన్న సంకల్పం కు ఆ గంగమ్మ తల్లి అనుగ్రహం కలగడం సంకల్ప హాస్పిటల్ యాజమాన్యం కు ఆ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ భక్తులకు ఏటువంటి ఇబ్బందులు కలగకుండా సంకల్ప హాస్పిటల్ వారి సంకల్పం కు, గంగమ్మ తల్లి భక్తుడిగా కృతజ్ఞతలు తెలుపుతూ చుట్టుపక్కల జిల్లాల నుంచి వచ్చిన భక్తులకు గంగ జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంకల్ప హాస్పిటల్ యాజమాన్యం మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో విషాదం

### మట్టి పెల్లలు విరిగిపడి ఒకరు మృతి

**రాజన్న సిరిసిల్ల, మే 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఉపాధి హామీ పనులు చేస్తుండగా మట్టిపెళ్లలు మీదపడి ఒకరు మృతి చెందగా మరో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ విషాదకర సంఘటన కోనారావుపేట మండలం వెంకట్రావుపేటలో చోటు చేసుకుంది. ప్రమాదంలో మార్వాక రాజవ్వ (45) మృతి చెందగా కర్ణాల లహరి, పల్లం దేవవ్వ, కర్నాల శ్యామల, ఎడ్ల రామవ్వ, వద్నాల అమృత, సందు చంద్రయ్య గాయపడ్డారు. స్థానికులు క్షతగాత్రులను హుటాహుటిన జిల్లా హాస్పిటల్‌కు తరలించారు. కాగా, విషయం తెలుసుకున్న జడ్పీ చైర్ పర్సన్ జడ్పీ చైర్పర్సన్ న్యాలకొండ అరుణరాఘవ రెడ్డి హాస్పిటల్‌కు వెళ్లి క్షతగాత్రులను పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు.

## ఆస్పత్రి ఆవరణలో విరిగిపడ్డ చెట్టు

### భర్త మృతి..భార్యకు తీవ్ర గాయాలు

**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** బొల్లారం కంటోన్మెంట్ ఆసుపత్రిలో దారుణం జరిగింది. కంటోన్మెంట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన దంపతులపై ఆస్పత్రి ఆవరణలో ఉన్న భారీ వృక్షం విరిగి పడింది. ఈ ప్రమాదంలో భర్త రవీందర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనలోభార్య సరళ దేవికి సైతం తీవ్ర గాయాలు కావడంతో హుటాహుటిగా మెరుగైన చికిత్స కోసం అంబులెన్స్ లో గాంధీ ఆస్పత్రికి తరలించారు. సరళ దేవి ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం గాంధీ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని తెలిపారు. ఈ ఘటన మూలంగా ఆసుపత్రికి వచ్చిన వారంతా ఆందోళన గురయ్యారు.

## తెలంగాణ డిజిపి ఫోటోతో కేటుగాళ్ల మోసం

**హైదరాబాద్, మే 21(నిఘా న్యూస్):** తెలంగాణ డీజీపీ ఫొటోతో కేటుగాళ్లు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. వాట్సప్ డీపీగా డీజీపీ రవిగుప్తా ఫొటో పెట్టి మోసాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఓ వ్యాపారవేత్తకు, ఆయన కుమార్తెకు వాట్సప్ కాల్స్ చేసి బెదిరింపులకు పాల్పడ్డారు. డ్రగ్స్ కేసులో అరెస్టు చేస్తామని తెలిపారు. కేసు నుంచి తప్పించుకునేందుకు రూ. 50 వేలు డిమాండ్ చేశారు. దీంతో అనుమానం వచ్చిన వ్యాపారవేత్త సీపీఎస్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేపట్టిన పోలీసులు పాకిస్తాన్ కోడ్ ?92తో వాట్సప్ కాల్ వచ్చినట్లు గుర్తించారు.

## నర్సింగ్ ఉద్యోగులకు జీతాలు లేవు

### వెంటనే చెల్లించాలన్న ఎమ్మెల్యే హరీష్ రావు

**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** కొత్తగా నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు నాలుగు నెలలుగా జీతాలు లేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. అట్టహాసంగా వారికి నియామక పత్రాలు ఇచ్చినా జీతాలు మాత్రం ఇవ్వడం లేదన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన 7 వేల మంది నర్సింగ్ ఆఫీసర్ల నియామక ఘనతను తన ఖాతాలో వేసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..నాలుగు నెలలుగా వారికి జీతాలు మాత్రం చెల్లించడం లేదని విమర్శించారు. ఎల్బీ స్టేడియం వేదికగా అట్టహాసంగా నియామక పత్రాలు అందించి గాలికి వదిలేసింది తప్ప, వారి జీత భత్యాల గురించి అస్సలు పట్టించుకోవడం లేదంటూ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ట్వీట్ చేశారు. దీంతో డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ పరిధిలో నియమితులైన 4 వేల మంది నర్సింగ్ ఆఫీసర్లకు జీతాలు అందక అష్టకష్టాలు పడుతున్నారని, ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నట్లు లేని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికైనా వాస్తవాలు గుర్తించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్‌లో ఉన్న నాలుగు నెలల జీతాలును తక్షణమే చెల్లించాలన్నారు.

## బోనస్ పథకం.. బోగస్

### ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు

**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** కాంగ్రెస్‌ది ప్రజాపాలన కాదు.. రైతు వ్యతిరేక పాలన అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ఎక్స్(ట్విటర్)వేదికగా విమర్శించారు. ప్రచారంలో ప్రతిగింజకు బోనస్ అని ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటారా? అని ప్రశ్నించారు. ఇది కపట కాంగ్రెస్ మార్కు మోసం, దగా, నయవంచన అన్నారు. నీరివ్వరు.. కరెంట్ ఇవ్వరు.. పంట కూడా సరిగా కొనుగోలు చేయరా? అని నిలదీశారు. రూ.15 వేలు రైతు భరోసా, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు ఏం అయ్యాయన్నారు. నమ్మి ఓట్లేస్తే గొంతు కోస్తున్నారని కేటీఆర్ విమర్శించారు. ప్లలెప్లలెనాప్రశ్నిస్తారు..రైతన్నలతోకాంగ్రెస్ కౌంట్‌డౌన్ మొదలైందని పేర్కొన్నారు. ఆ పార్టీది ఓట్ల నాడు ఓ ముచ్చట.. నాట్లనాడు ఓ ముచ్చట అని ఎద్దేవా చేశారు. ప్రతి రైతుకు డిసెంబర్ 9నే రూ.2 లక్షల రుణమాఫీ అన్నారని.. ఇంకా అమలు చేయలేదని చెప్పారు. నేడు బోనస్ విషయంలో కూడా ప్రభుత్వ బోగస్ విధానాన్ని బయట పెట్టారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో హస్తం పార్టీ గాలిమాటలతో గారడీ చేసిందని, లోక్‌సభ ఎన్నికల్లో ఓట్లు డబ్బాలో పడగానే తన నిజస్వరూపాన్ని బయటపెట్టిందని విమర్శించారు.

# అప్పుల వేటలో.. తెలంగాణ ప్రభుత్వం

● దివాళ బాటలో ప్రభుత్వం పనితీరు ● తెలంగాణలో డబుల్ డిజిట్ గెలవడం ఖాయం ● కేంద్ర ఆర్థిక మంత్రికి ఫిర్యాదు చేసిన ప్రభాకర్



**న్యూఢిల్లీ, మే 21 (నిఘా న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ ను బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉప్పల్ మాజీ శాసనసభ్యుడు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ న్యూఢిల్లీలో కలిశారు . ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో లోక్ సభ ఎన్నికల సంబంధించిన అంశాలను పోలింగ్ శాతం వివరాలను వివరించి కనీసం 10 స్థానాల్లో భారీ మెజారిటీతో బిజెపి అభ్యర్థులు గెలిచే అవకాశం ఉందని వివరించారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ అనుకూల పవనాలు ఈసారి దక్షిణాదిలో కూడా చాలా బలంగా, గాలి వీస్తున్నది అని సాధారణ పౌరులు మాట్లాడుకుంటున్న విషయాలని, వివరాలని వారి దృష్టికి తీసుకువచ్చారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు తిరగకముందే 12,905 కోట్ల రూపాయల అప్పు కొత్తగా చేసిందని, ఎఫ్ ఆర్ బిఎం పరిమితి గరిష్ట స్థాయికి చేరుకుందని ప్రభాకర్ ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బడ్జెట్ ఏతర రుణాల మీద దృష్టి సారించిందని, బహిరంగ మార్కెట్లో రుణాలు సేకరించడానికి సిద్ధమవుతుందని ఆర్థిక మంత్రి దృష్టికి ప్రభాకర్ తీసుకుని వెళ్లారు. గత ప్రభుత్వం ఇప్పటికే అనేక కార్పొరేషన్లను ఏర్పాటు చేసి రుణాలు పొందగా, ఇప్పుడు ఈ కొత్త కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని కొత్త కార్పొరేషన్లను ఏర్పాటు చేసి భారీ స్థాయిలో రుణాలని పొందటానికి ప్రయత్నం చేస్తుందని వివరించారు. ఈ చర్యలు ఆర్థిక పరిస్థితిని మరింత దిగజారుస్తుందని .అప్పులు కట్టడానికి మరిన్ని కొత్త అప్పులు చేయవలసిన దుస్థితి ఏర్పడింది అని వారు వాపోయారు, ప్రభుత్వ భూములు అమ్మటానికి ఇప్పటికే శ్రీకారం చుట్టారని మరిన్ని భూములు అమ్మడం కోసం సిద్ధమవుతున్నారని తెలియజేశారు. రోజురోజుకీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆస్తులు తగ్గుతున్నాయని ,అప్పులు మాత్రం గణనీయంగా పెరుగుతున్నాయని కేంద్ర ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం నియమిస్తున్న సలహాదారుల, కార్పొరేషన్ చైర్మన్ ల రాజకీయ నియామకాలు ప్రభుత్వ ఖజానా గుల్ల అవుతుందని, దుబారా గణనీయంగా పెరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కేంద్ర ఆర్థిక సంఘం స్థానిక సంస్థలకు అందిస్తున్న నిధులను కూడా ప్రభుత్వ అవసరాలకు వినియోగిస్తూ స్థానిక సంస్థలను కూడా నిర్వీర్యం చేస్తున్న అంశాన్ని వారి దృష్టికి తీసుకెళ్లారు. రాష్ట్రాల ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడం ఆర్థిక క్రమశిక్షణ పాటించడం కోసం రిజర్వ్ బ్యాంక్ ద్వారా కొత్త మార్గదర్శక సూత్రాలు రూపొందించడం కోసం ప్రయత్నించాలని కోరారు.

# ఏపీలో హింసపై... సిట్ నివేదికపై అనుమానాలు

సుప్రీం మాజీ ప్రధాన న్యాయమూర్తి పర్యవేక్షణలో సిట్ ఏర్పాటు చేయాలి




**తిరుపతి, మే 21(నిఘా న్యూస్):** ఎన్నికల అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా చలరేగిన హింస పైన ఎన్నిక కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఏర్పాటు అయినటువంటి సిట్ ఇచ్చిన నివేదిక పైన ప్రజలకు నమ్మకం లేదు. విశ్వాసం లేదు. సిట్ ఇచ్చిన 150 పేజీల నివేదిక మొత్తం డోల్ల లాగా కనిపిస్తున్నదని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్.సప్తగిరి ప్రసాద్ పేర్కొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేవలం రెండు రోజుల్లో తూతూ మంత్రంగా విచారణ జరిపి నివేదిక ఇచ్చిన నివేదిక ఎంతవరకు కరెక్ట్‌గా ఉంటుందో అర్థం కాక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆయన అన్నారు. ముఖ్యంగా ఎన్నికల అనంతరం చంద్రగిరి.పల్నాడు అనంతపురం, విశాఖ పట్నంలో జరిగినటువంటి హింసాత్మక ఘటనలపైన సిట్ కేవలం రెండు రోజుల్లో ఇచ్చిన నివేదిక పోలీసులు, తీసుకున్న చర్యలు అన్నీ కూడా నమ్మశక్యంగా లేదని ఆయన మండిపడ్డారు. దాదాపు 1370మంది పైన కేసులు నమోదు చేస్తే, అరెస్టు చేసింది కేవలం 124 మంది మాత్రమే.ఇప్పటికీ 1152మందిని అరెస్టు చేయవలసినటువంటి అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు. కనీసం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యవేక్షణలో సిట్ పని చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రెస్ మీట్ లో టిడిపి కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్, తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధికార ప్రతినిధి వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# ఏసీపీ ఉమామహేశ్వరరావు ఇంటిపై ఎసిబి దాడులు

● అవినీతి అక్రమాలతో భారీగా ఆస్తుల సేకరణ
● 50 లక్షల వరకు నగదు..పలు కీలక పత్రాలు స్వాధీనం
● ఏకకాలంలో పలుచోట్ల ఎసిబి సోదాలు


**హైదరాబాద్, మే 21 (నిఘా న్యూస్):** నగరంలోని పలుచోట్ల ఏసీబీ అధికారులు మంగళవారం సోదాలు నిర్వహించారు. సీసీఎస్ ఏసీపీ ఉమా మహేశ్వరరావు ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న ఆరోపణలతో ఆయనకు సంబంధించిన పది ప్రాంతాల్లో ఏసీబీ సోదాలు నిర్వహించింది.అత్యంత సంచలనం కలిగించిన సాహితీ ఇన్‌ఫ్రా కేసును ఉమా మహేశ్వరరావు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ప్రత్యేక చీఫ్ అధికారిగా ఆయన ఉన్నారు. పెద్ద ఎత్తున సాహితీ సంస్థ మోసాలకు పాల్పడిన విషయం తెలిసిందే.సీసీఎస్ ఏసీపీ ఉమా మహేశ్వరరావు ఇంట్లో ఎనిమిది గంటలుగా ఏసీబీ సోదాలు కొనసాగాయి. గతంలో ఇబ్రహీంపట్నం ఏసీపీగా ఉన్న సమయంలో ఉమా మహేశ్వరరావుపై అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. భూ వివాదాల్లో తలదూర్చి పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. సాహితీ ఇన్ ఫ్రా కేసులో నిందితులనుంచి డబ్బులు వసూలు చేసినట్టు ఆరోపణలు వచ్చాయి. నిందితులకు సపోర్ట్ చేసి బాధితులకు అన్యాయం చేస్తున్నాడని పలు ఫిర్యాదులు అందాయి.సోదాల్లో భాగంగా ఇప్పటికే పెద్ద మొత్తంలో నగదు, బంగారాన్ని ఏసీబీ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఉమా మహేశ్వరరావు బ్యాంకు లాకర్లను అధికారులు గుర్తించారు. గతంలో బీజేపీ నేత చరణ్ చౌదరిని బెదిరించి,టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధకిషన్ రావు సహాయంతో రూ.30లక్షలు నగదుని చరణ్ స్నేహితులు ద్వారా ఏసీపీ ఉమామహేశ్వరరావు నగదు బదిలీ చేయించుకున్నారు. ఏక కాలంలో ఎనిమిది చోట్ల.. ఏపీ, తెలంగాణాలో ఏసీబీ సోదాలు కొనసాగాయి. సోదాల అనంతరం ఏసీబీ అధికారులు పూర్తి వివరాలు వెల్లడించనున్నారు.

ఆదాయానికి మించి పెద్ద ఎత్తున ఆస్తులను కూడబెట్టారని ఏసీబీకి ఉమామహేశ్వరరావుపై ఫిర్యాదులు వెల్లువెత్తడంతో నిఘా ఉంచిన ఏసీపీ అధికారులు ప్రస్తుతం సోదాలు కొనసాగించారు. ఈ సోదాలు కలకలం రేపుతున్నాయి. సీసీఎస్ ఏసీపీ ఉమామహేశ్వరరావు, ఆయన కూతురు ఇంట్లో ఏసీబీ నిర్వహిస్తున్న సోదాల్లో కీలక మలుపు చోటు చేసుకుంది. ఉమామహేశ్వరరావు ఇంట్లో సోదాలు నిర్వహిస్తుండగా.. ఎస్పీ గోనె సందీప్ రావుకు చెందిన డాక్యుమెంట్లు లభ్యమయ్యాయి. ఈ డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు సీజ్ చేశారు. సందీప్ రావు డీసీపీగా పని చేస్తున్నారు. ఆయన ఇంట్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించే అవకాశం ఉంది. ప్రీ లాంచ్ పేరుతో వందల కోట్లు మోసం చేసిన సాహితి ఇన్ ఫ్రా రియల్ ఎస్టేట్ మోసం కేసును ఏసీపీ ఉమామహేశ్వరరావు విచారణ చేస్తున్నాయి. ఫ్రీలాచింగ్ ఆఫర్లతో బాధితుల నుంచి భారీగా సొమ్ములను వసూలు చేసింది. సుమారుగా రూ.1800 కోట్ల వరకు ఈ సంస్థ మోసాలకు పాల్పడిందని సీసీఎస్ అధికారులు నిగ్గు తేల్చారు. సాహితీ సంస్థ కేసులోనూ ఉమామహేశ్వరరావు అవకతవకలకు పాల్పడినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఉన్నాయి. అయితే కేసులో పెద్దగా పురోగతి లేకపోవడంతో ఉమామహేశ్వరరావుపై అనేక ఆరోపణలు ఉండటంతో ఏసీబీ అధికారులు రెయిడ్ చేశారు. అశోక్‌నగర్‌లోని ఆయన ఇల్లు, ఆఫీసు కేబిన్ సహా 10చోట్ల తనిఖీలు చేపట్టారు. విశాఖలోని ఆయన బంధువుల ఇళ్లలోనూ ఈ దాడులు చేశారు. ఏసీపీ సన్నిహితులు, బంధువులు ఇళ్లలోనూ దాడులు చేస్తోంది.గతంలో ఆయన ఇబ్రహీం పట్నం ఏసీపీగా పనిచేశారు. డబుల్ మర్డర్ నిందితుడు మట్టారెడ్డి నుంచి ముడుపులు తీసుకున్నాడని ఉమామహేశ్వరరావుపై అభియోగాలు ఉన్నాయి.ఉమామహేశ్వర రావు ఇంట్లో ఇంకా ఏమేమి దొరికాయన్న దానిపై ఏసీబీ అధికారులు ఎలాంటి ప్రకటనలు చేయలేదు. ఆయన దర్యాప్తు చేసిన కేసుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించడం..ఉద్దేశపూర్వకంగా నిందితుల్ని వదిలి పెట్టడం వంటివి చేశారన్న ఆరోపణలు బలంగా ఉండటంతో వాటన్నింటినీ వెలికి తీసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఆయనతో పాటు ఆయన బంధువుల ఇళ్లల్లో ఇప్పటికే పెద్ద ఎత్తున నగదు దొరికిందని ప్రచారం జరుగుతోంది.కనీసం రూ. యాభై లక్షల రూపాయల నగదు తో పాటు పెద్ద ఎత్తున ఆస్తుల డాక్యుమెంట్లు కూడా సీజ్ చేసినట్లుగా తెలుస్తోంది. సందీప్ రావు విషయంలోనూ ఏసీబీ అధికారులు ప్రత్యేకంగా దృష్టి కేంద్రీకరించే అవకాశం ఉంది. ఆయన ఆస్తి పత్రాలు ఉమామహేశ్వరరావు దగ్గర ఎందుకు ఉన్నాయో విచారణ జరిపే అవకాశం ఉంది. సందీప్ రావుపైన కూడా డిపార్టుమెంట్ లో అనేక ఆరోపణలు ఉండటంతో ఆయనపైనా దాడులు నిర్వహించి.. సోదాలు నిర్వహించే అవకాశాలు ఉన్నాయన్న ప్రచారం జరుగుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఏసీబీ యాక్టివ్ గా పని చేస్తోంది. హెచ్ఎండీఏ అధికారిగా పని చేసిన బాలకృష్ణను పట్టుకోవడంతో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. రియల్ ఎస్టేట్ మాఫియా గురించి అనేక వివరాలు బయటకు వచ్చాయి. ఇప్పుడు ఏసీపీని అరెస్టు చేయడం.. ఆయన కూడా రియల్ ఎస్టేట్ మోసానికి చెందిన కేసును విచారణ జరుపుతూండటంతో... కీలక విషయాలు వెలుగులోకి వస్తాయన్న ప్రచారం జరుగుతోంది.

# కిరాణం షాపుల్లో.. మద్యం అమ్మకాలు

● పాలకుర్తిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
● బెల్ట్ షాపులను నియంత్రించాలని యువత ఫిర్యాదు





**పాలకుర్తి, మే 21 (నిఘా న్యూస్):** పాలకుర్తిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నియంత్రించాలని పాలకుర్తి యువత ప్రజలు కలిసి మంగళవారం పాలకుర్తి ఎక్సైజ్ శాఖ ఎమ్మార్వో గ్రామ సెక్రెటరీ అధికారులకు వినతి పత్రం అందజేశారు. పాలకుర్తి గ్రామంలో విధి విధిన కిరాణ షాప్ అండ్ జనరల్ స్టోర్ ముసుగులో బెల్ట్ షాపులు విచ్చల విడిగా మద్యం అమ్మకాలను కొనసాగిస్తూ పాలకుర్తి యువకులను మద్యానికి బానిసలుగా అయ్యే విధంగా రాత్రి పగలు అనే తేడా లేకుండా 24 గంటలు విచ్చల విడిగా పాలకుర్తి గ్రామంలో సుమారు 30 షాపులలో మద్యం అమ్మకాలను సాగిస్తూ ప్రజల జీవితాలను నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ముఖ్యంగా గ్రామంలో ఉన్నటువంటి పవిత్రమైన దేవాలయ స్కూల్ హాస్పిటల్ వ్యాపార కూడలి పరిసర ప్రదేశాలలో మద్య అమ్మకాలను కొనసాగిస్తున్నారు, చిన్న వయసులోనే మద్యానికి బానిసలై కుటుంబ కలహాలకు దారితీస్తున్నారు చిన్న వయసులోనే మరణాలు కూడా సంభవిస్తున్నాయి. కావున తక్షణమే బెల్ట్ షాపు యజమానులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.

# వడ్లు (తర్రగడ్డి) తిని 12 గొర్రెల మృతి

మల్లుపల్లి గ్రామంలో విషాదం



**గంభీరావుపేట, మే 21 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లు పల్లి గ్రామంలో భూరవేణి మల్లయ్య అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలు వడ్లు,తర్ర గడ్డి పచ్చగడ్డి తిని 12 గొర్రెల మృత్యువాత పడ్డాయి. మిగిలిన 25 గొర్రెలు అనారోగ్యానికి గురి కావడంతో పశు వైద్యాధికారికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన మల్లు పల్లె గ్రామానికి చేరుకొని పశు వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ శ్రావణ్ కుమార్ సిబ్బంది దేవయ్య తో కలిసి గొర్రెలకు చికిత్స చేసి కాపాడడం జరిగింది. మృతి చెందిన గొర్రెల విలువ సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని ప్రభుత్వం ఆదుకోవాలని గొర్రెల కాపరి మల్లయ్య కోరారు.

# పాన్ షాపుల్లో.. మత్తు సిగరెట్లు, చాక్లెట్లు అమ్మకం

● అర్ధరాత్రి వరకు తెరిచి ఉంటున్న దుకాణాలు
● సంఘ వ్యతిరేక కార్యకలాపాలకు అడ్డాలుగా మారుతున్న వైనం
● చర్యలకు వెనుకాడుతున్న పోలీసులు..?




**కాచిగూడ, మే 21(నిఘా న్యూస్):** ఈస్ట్ జోన్‌లోని కాచిగూడ, అంబర్ పేట పోలీస్ స్టేషన్ల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న పాన్ షాపులు నిబంధనలకు విరుద్ధంగా అర్ధరాత్రుల వరకు తెరిచి ఉంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి 11గంటలకు అన్ని వ్యాపార సంస్థలతోపాటు పాన్ షాపులను మూసీ వేయాల్సి ఉంది. కానీ తిలక్ నగర్, బర్కత్ పుర, చెప్పల్ బజార్,కాచిగూడ రైల్వే స్టేషన్, గోల్నాక చౌరస్తా,అంబర్ పేట్ బాపునగర్,విక్టోరియా హోటల్, కింగ్ ప్యాలెస్, పటేల్ నగర్ చౌరస్తా, ప్రేమ్ నగర్ గ్రీన్ ల్యాండ్ హోటల్, అలీ కేఫ్ చౌరస్తా తదితర ప్రాంతాల్లో ఉన్న పాన్ షాప్‌లను నిర్వాహకులు అర్ధరాత్రులు తెరిచి ఉంచుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రధానంగా పాన్ మహళ్ళ పేరిట కొత్తగా వెలిసిన పాన్ షాపులు తెల్లవారుజామున రెండు గంటల వరకు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్ని పాన్ షాప్‌లో పాన్, సిగరెట్లు నిషేధిత గుట్కాలతో పాటు మత్తు సిగరెట్లు, చాక్లెట్లను గుట్టుచప్పుడు కాకుండా విక్రయిస్తున్నట్లు తెలిసింది. దీంతో అర్ధరాత్రులు యువకులు పాన్, సిగరెట్ల కోసం ఇక్కడికి పెద్ద సంఖ్యలో వస్తున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. యువకులు తమ ద్విచక్ర వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలుపుతూ గంటల తరబడి అక్కడే ఉంటూ ఒకరితో ఒకరు గొడవ పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.వీరి గొడవల కారణంగా తమకు నిద్రలు ఉండడం లేదని స్థానికులు వాపోతున్నారు.ఇక్కడి మెడికల్ షాపులు బంద్ అయిన పాన్ మహళ్ళు మాత్రం అర్ధరాత్రులు తెరిచే ఉంటున్నాయని, ఈ విషయాన్ని స్థానిక పెట్రోలింగ్ పోలీసులు గమనిస్తున్న పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా సోమవారం అర్ధరాత్రి అంబర్ పేట్ పిఎస్ పరిధిలోని బాపునగర్ విక్టోరియా కేఫ్ వద్ద ఉన్న పాన్ షాప్ వద్ద జరిగిన గొడవలో (గ్యాంగ్ వార్) పలువురికి గాయాలయ్యాయి. దీనిపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# ఉక్కు కార్మికులకు జీతాలు ఇవ్వండి

● 21వ తేదీ వచ్చినా జీతాలు ఇవ్వని వైనం
● విశాఖ ఉక్కుపై కేంద్రం కుట్ర



**విశాఖపట్నం, మే 21 (నిఘా న్యూస్):** విశాఖ ఉక్కుపై కేంద్రం కుట్రలు వివిధ రకాలుగా సాగుతున్నాయని విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ నాయకులు వరసల శ్రీనివాసరావు పేర్కొన్నారు. మే 21వ తేదీ వచ్చినా జీతాలు ఇవ్వకుండా ఉద్యోగ కార్మికులకు జీతాలు ఇవ్వకుండా ప్రైవేటీకరణలో భాగంగా కుట్రలు చేస్తుందని ఆరోపించారు. 9కోట్ల రూపాయల అడ్వాన్స్ రూపేనా ఉక్కు యాజమాన్యం సేకరించినా నేటికీ ఉక్కు ఉద్యోగులకు జీతాలు చెల్లించక పోవడం శోచనీయమన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలకు ప్రాధాన్యం

● కార్డన్ సర్చ్‌లో 1104 వాహనాల స్వాధీనం
● ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా వెల్లడి

**అమరావతి, మే21 (నిఘా న్యూస్):** రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసమే కార్డన్ సెర్చ్ ఆపరేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. 301 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి సోదాల నిర్వహించినట్లు తెలిపారు. సోదాల్లో ఎలాంటి పత్రాలు లేని 1104 వాహనాలు జప్తు చేసినట్లు చెప్పారు. 482 లీటర్ల నాటుసారా, 33.32 లీటర్ల మద్యం, 436 లీటర్ల నాన్ డ్యూటీ లిక్కర్ స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఎన్నికల రోజు, అనంతరం జరిగిన పరిణామాల్లో నమోదైన కేసుల్లో 1522 మందిని గుర్తించామన్నారు.కొంత మందికి 41 సీఆర్ పీసీ కింద నోటీసులు ఇచ్చినట్లు వెల్లడించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com